


# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 7 మార్చి 2026 పేజీలు 8


# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- 99 రోజుల కార్యాచరణతో ముందుకు సాగాలి
- కార్యక్రమ 10 థీమ్స్ బాగున్నాయి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు అధికారులు తగిన కార్యాచరణను రూపొందించుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి/ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యక్రమంలో సూచించిన 10 థీమ్స్ చాలా బాగున్నాయని మంత్రి కితాబునిచ్చారు. 99 రోజుల కార్యక్రమాన్ని ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలనీ ఆయన సూచించారు. గ్రామ సభల్లో తాగునీటి సమస్య ను ప్రజలు ప్రస్తావించే అవకాశం ఉందని, తాగునీటి సమస్యను ముందస్తుగా పరిష్కరించేందుకు అధికారు లు దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా సమీకృత భవన సముదాయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు పై జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో సన్నాహాక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ మూడో విడత నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12 న జరిగే ప్రజా ప్రతినిధుల శిక్షణ చాలా ముఖ్యం అన్నారు.కమ్యూనికేషన్ గ్యాప్ ఉండొద్దని చెప్పారు. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు. గ్రామ సభల్లో ఎక్కువ ఏ ఏ దరఖాస్తులు వస్తాయో అధికారులు అంచనా వేయాలన్నారు. ఈ రెండున్నర ప్రభుత్వ హయంలో గ్రామాల్లో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందిన వారి వివరాలను గ్రామ సభల్లో వెల్లడించాలనీ ఆయన తెలిపారు. లబ్ధిదారుల జాబితా, నోడల్ అధికారుల జాబితా , దరఖాస్తుల వివరాలను అధికారులు మంత్రులు, ఎమ్మెల్యే లకు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో పెండింగ్ పనులు ఏం ఉన్నాయో కనీస సమాచారం ఉండాలన్నారు.





పూర్తి సమాచారాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తాం అన్నారు. 46 లక్షల మంది మహిళల కు హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఏ రాష్ట్రంలో ఇవ్వని పథకాలు మన రాష్ట్రంలో ఇస్తున్నాం అని ఆయన తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎక్కువ శాతం మహిళలను భాగస్వాములను చేయాలని మంత్రి ఆదేశించారు. ఆరోగ్య శాఖ తనదేనని, ఒక రోజంతా శాఖపై సమీక్ష చేస్తా అని ఆయన చెప్పారు. ఐదు జిల్లాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఒక్కో రోజు తాను పాల్గొంటానని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉన్నాయని, 99 రోజుల కార్యక్రమానికి అనుగుణంగా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి కూడా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నోడల్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఈ నెల 12వ తేదీన నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమం మంచి కార్యక్రమమని ఆయన తెలిపారు. ఈ శిక్షణ ద్వారా ప్రజాప్రతినిధులకు పరిపాలనా విధానాలపై సరైన అవగాహన కలిగి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతుందని పేర్కొన్నారు. మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించి భాగస్వామ్యం కల్పించాలని అధికారులను కోరారు. అలాగే ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాల ద్వారా ఎంతమంది లబ్ధి పొందారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల సమస్యలు వంటి అంశాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఏ పథకం అమలు చేసినా అది ఎమ్మెల్యేల అవగాహనతోనే అమలు చేయాలని, తద్వారా తమ సూచనలు ఇవ్వడం, అవసరమైతే ప్రజల అభిప్రాయాల ఆధారంగా సవరణలు చేయడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోడ్డు భద్రత విషయాన్ని ప్రస్తావిస్తూ ఆటోరిక్షాల్లో అధికంగా ప్రయాణికులను ఎక్కించడంవల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. అందువల్ల ఆర్టీఏ అధికారులు ఆటోరిక్షాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఓవర్‌లోడింగ్‌ను నివారించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో రోడ్లు మరియు కాలువల నిర్మాణ పనులు చిన్న చిన్న అడవి భూభాగాలు అడ్డుగా రావడం వల్ల అటవీ శాఖ అనుమతులు ఇవ్వకపోవడంతో నిలిచిపోయాయని తెలిపారు. దీని కారణంగా వనపర్తి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు సాగునీరు అందకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి అటవీ మరియు రెవెన్యూ శాఖ అధికారులు కలిసి సంయుక్త సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహని కోరారు. అలా చేస్తే ప్రభుత్వ అభివృద్ధి పనులు వేగంగా అమలు అవుతాయని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చురుకుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరణి పోర్టల్‌కు సంబంధించిన కొన్ని భూ సమస్యలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, రైతులు, భూ యజమానులకు త్వరితగతిన న్యాయం

మిగతా 2లో

# రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

- కాంగ్రెస్‌లో పాత కొత్త తేడా లేకుండా కమిటీల ఏర్పాటు
- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి



**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేసేంతవరకు విశ్రమించకూడదని, ప్రతి ఒక్కరం సంఘటితంగా పనిచేసి క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు ఈ నెల 9వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు బూత్ స్థాయి కమిటీ, వార్డ్ కమిటీ, గ్రామ కమిటీ, మండల కమిటీ, పట్టణ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం బూతుఅధ్యక్షుడిని కూడా నియమిస్తుందన్నారు ఓటు హక్కు ఉన్న బూతులోనే అక్కడి నాయకుడు బూతు అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడని ఉదాహరణకు వనపర్తి ఎమ్మెల్యే కు మంగంపల్లిలో ఓటు హక్కు ఉందని ఓటు హక్కు ఉన్న బూత్ కి ఎమ్మెల్యే బూత్ అధ్యక్షుడిగా ఉంటారని వారు తెలిపారు వీటితోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విభాగాలను సైతం ఏర్పాటు చేస్తారని అలాగే అంబఋ

మిగతా 2లో

# ప్రజల ఆరోగ్య పరిరక్షణలో దంత వైద్యుల పాత్ర కీలకం

- ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ఘనంగా జాతీయ దంత వైద్యుల దినోత్సవం
- గ్రామీణ ప్రాంతాల్లో దంత ఆరోగ్య సేవలు మెరుగుపరుస్తాం
- ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, రూరల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శుక్రవారం జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ తాను గత 30 సంవత్సరాలుగా దంత వైద్యునిగా సేవలు అందిస్తున్నానని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన దంత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో దంత వైద్యుల పాత్రఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గుండె, ప్రేగు తదితర శస్త్రచికిత్సలు చేయడానికి ముందుగా దంత వైద్యుల సూచనలు తీసుకోవడం అవసరమని తెలిపారు. నోటిలోని పండ్లు ఆరోగ్యంగా ఉంటే శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. నవజాత శిశువులలో వచ్చే పండ్ల తొలగింపులో కూడా దంత వైద్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా

## అయిజను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుదాం: మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్



**ఐజ సూర్య న్యూస్ :** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన – పట్టణ ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కేవలం ప్రారంభోత్సవానికే పరిమితం కాకుండా, చైర్మన్, కమిషనర్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు స్వయంగా చేతుల్లో చీపుర్లు పట్టుకుని బస్టాండ్ పరిసరాలను శుభ్రం చేసి పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ్య ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి పట్టణంలోని అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అయిజ పట్టణాన్ని పరిశుభ్రమైన మరియు ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ సైదులు మాట్లాడుతూ, ఈ 99 రోజుల ప్రణాళికను అత్యంత నిబద్ధతతో అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీకి చెందిన 20 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపాలిటీ మేనేజర్, ఏఈ, టౌన్ ప్లానర్లు, మున్సిపాలిటీ సిబ్బంది మరియు వివిధ స్థాయిల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మిత్ర ఫౌండేషన్ 100వ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గచ్చు బావి వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లు హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రత్నమాల నేతాజీ సుభాస్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆమె అభినందించారు, మహనీయులను మరవరాదని వారి అడుగుజాడల్లో యువత నడవాలని ఆమె పిలుపునిచ్చారు, మహనీయుల త్యాగాలు వెలకట్టలేనివని ఆమె కొనియాడారు, బావి తరతరాలకు సుభాష్ చంద్రబోస్ సేవలు గుర్తు చేయాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శాన్ వాజ్ ఖాన్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ నేత, కౌన్సిలర్లు, మిత్ర ఫౌండేషన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు, యువకులు తదితరులు ఉన్నారు.

## 212, 215ల సర్వే నెంబర్లు ప్రభుత్వం భూమిని విచారణ జరిపిస్తా : మండల తాసిల్దార్ రామకోటి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల స్థానిక ఎమ్మార్వో ని కలిసి మండల కేంద్రంలో గల ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఉందని జిల్లా సిపిఐ కమిటీ సభ్యులు పి వెంకటేష్ అన్నారు. 212 215 ల సర్వే నెంబర్లు గల భూములను సర్వే చేయించి అట్టి భూముల్లో కంచ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై మండల తాసిల్దార్ వివరణ ఇచ్చారు. మరికల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ 212,215 సర్వే నెంబర్లు గల భూములను క్రేతస్థాయిలో సర్వే చేయిస్తామని మరికల్ మండల తాసిల్దార్ రామకోటి తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి
### మండల విద్యాధికారి పి. మురళీకృష్ణ



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** మండలంలోనీ లాల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధాన ఉపాధ్యాయులు మరియు మండల విద్యాధికారీ పి.మురళీకృష్ణ అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు ఆటలలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి వివిధ రకాల క్రీడా పరికరాలు కొనుగోలు చేయడం జరిగింది.వీటిలో ఫుట్బాల్ ,వాలీబాల్, క్రికెట్ బాట్ , సాఫ్ట్ బాల్, క్యారంబోర్డు, డిస్కస్ త్రో , కోన్స్ ,హాడిల్స్ మొదలైన క్రీడా పరికరాలున్నాయి ఈ సందర్భంగా మండల విద్యాధికారి పి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో చదువుతో పాటు క్రీడలలో ఉన్నత స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగయ్య పద్మజ రాజశేఖర రావు సావిత్రి జయలక్ష్మి ఈశ్వరయ్య రాఘవేంద్ర ,సుమన, సిఆర్పి, విజయ సింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న తాడు లాగు పోటీలు
### - విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ సూర్య న్యూస్ :** ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని, బి.గోపాలం 70వ జన్మదిన నాన్ని పురస్కరించుకొని మహిళలను, బాలికలను ప్రోత్సహించడానికి ఈ నెల 8న ఆదివారం ఉదయం 9 గంటలకు ఓపెన్ టు ఆల్, తగ్ ఆఫ్ వార్ తాడు లాగు పోటీలు పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతి ఉన్నత పాఠశాలలో ,నారాయణపేట జిల్లా తగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము అని ఈ పోటీలలో ఆసక్తిగల మహిళలు కానీ, బాలికలు గాని కలిసి పోటీలో పాల్గొనవచ్చును.అని పోటీలలో 2 జట్లు బరువు సమానంగా ఉండాలి. ప్రతి జట్టులో 8 మంది సభ్యులు ఉంటారు. పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి తో పాటు, బహుమతులు ఇవ్వబడును. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఘనంగా సన్మానిస్తాము. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎవరైనా మహిళలు, బాలికలు కలిసి పాల్గొనవచ్చును. మధ్యాహ్న భోజన వసతి కలదు. ఈ తాడు లాగు పోటీలలో కళాశాల ,పాఠశాల నుండి ఎన్ని జట్లయినా పాల్గొన వచ్చును. ప్రతి జట్టులో 8 మంది సభ్యులు మాత్రమే ఉండాలి. ఈ పోటీలు చాలా ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయి. ఆటలు ఆడండి– ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే– మహాభాగ్యం.మిగతా వివరాలకు 77 02 71 31 39 ను సంప్రదించగలరు. నిర్వాహకులు:– బి.గోపాలం, అధ్యక్షుడు నారాయణపేట జిల్లా తగ్గాఫ్ వార్ అసోసియేషన్ . బి. రూప పిడి, బి .దీప టీచర్ ,బి. శిల్ప వెటర్నరీ అసిస్టెంట్, బి. పుష్ప పి ఈ టి, నారాయణపేట జిల్లా తగ్ ఆఫ్ వార్ అసోసియేషన్, మక్తల్.తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణలో దంత వైద్యుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే శిబిరంలో స్వయంగా రోగులను పరీక్షించి దంత వైద్య సేవలు అందించారు. ఆసుపత్రిలో సేవలు అందిస్తున్న వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమాదేవి, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్, దంత విభాగం అధిపతి డాక్టర్ శైలజ, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్, దంత వైద్యులు డాక్టర్ నాగ మాధురి, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రోహిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, సింధుజా, సునీత, ఆసుపత్రి ఏ.డి. వసంత్, ఇతర కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనేక గ్రామాలలో క్రీడా మైదానాలు లేకపోవడం, ఉన్న చోట్ల కూడా ఒకటి నుంచి ఒకటిన్నర ఎకరాల మాత్రమే విస్తీర్ణం ఉండడం వల్ల క్రీడా అభివృద్ధి సక్రమంగా జరగడం లేదన్నారు. అందువల్ల ప్రతి పల్లె క్రీడా ప్రాంగణానికి కనీసం రెండు ఎకరాల భూమిని కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలా చేస్తే గ్రామస్థాయిలో క్రీడల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు మెరుగుపరచడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ప్రచార పోస్టర్ లు, టీ షర్ట్ లను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కలెక్టర్ల తో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ బదావత్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, నారాయణపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, , మహబూబ్‌నగర్ మేయర్ గుమాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు మల్లు నర్సింహ్మారెడ్డి, వార్ల విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, ఆయా జిల్లాల ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్ లు డి ఆర్ డి ఓ లు, డిపివోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సంఘాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు కాంగ్రెస్ మహిళా విభాగం కూడా ఎన్నుకోబడుతుందని ఎవరైతే ఉత్సాహంగా పని చేసేందుకు ముందుకు వచ్చిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వారు తెలిపారు క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పూర్తి సంసిద్ధంగా ఉందని పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాల న్నారు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని ఎవరు కూడా నిరాశ చెందకుండా పార్టీ కోసం పని చేయాలని వారు సూచించారు ఈ పత్రిక సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, కౌన్సిలర్లు మాజీ పాష్ గారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
### -టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు - రూరల్ ఎస్సై రాముడు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట మండల పరిధిలోని సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల ఆర్గనైజర్స్‌తో నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై రాముడు లు పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల్లో భద్రత పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామాల్లో భద్రతను బలోపేతం చేయడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని మరియు విలువైన ఆభరణాలు ఉంటే బ్యాంకు లాఖరులో ఉంచాలని ఉత్సవాల సమయంలో తీసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామాలలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలకు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణకు గ్రామ ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచులు, గ్రామ పెద్దలు, దేవాలయాల నిర్వాహకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తపాలా పథకాలపై అవగాహన

**- నాగర్‌కర్నూల్ పోస్టల్ సబ్ డివిజన్ అధికారి సృజన్ నాయక్**



**తెలకపల్లి సూర్య న్యూస్:** మండల కేంద్రం పోస్టు ఆఫీస్‌లో శుక్రవారం తపాల పథకాలు పై అవగాహన చేశారు నాగర్కర్నూల్ పోస్టల్ సబ్ డివిజన్ అధికారి సృజన్ నాయక్ మాట్లాడుతూ వివిధ పొదుపు పథకాలు జీవిత బీమా పథకాలు వివరించి వాటిలోని లాభాలు తెలిపారు, పీఎం జేజే వైపీఎంఎస్‌బీ వై తపాల జీవిత బీమా పథకాలు రకాలు వయసు వారిగా పాలసీ చేసుకునే అర్హతలు వివరించారు తెలకపల్లి లింగాల అచ్చంపేట ఉప్పు నుంతల పోస్టు ఆఫీస్‌ల పరిధిలోని గ్రామీణ తప్పాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేల



**అచ్చంపేట సూర్య టౌన్‌న్యూస్:** విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరువుకున్నారు. అచ్చంపేట మండలం కన్య తండా ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. డీఈవోగా రాజేష్, ప్రధానోపాధ్యాయులుగా దీక్షిత, ఉపాధ్యాయులుగా పావని, గాయత్రి, కిరణ్, హారిక, పాటలు బోధించారు పీజికల్ డైరెక్టర్‌గా సంకీర్త్ విధులు నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు మాట్లాడుతూ ఒకరోజు ఉపాధ్యాయుని వృత్తిలో ఉండి చూస్తే అక్కడ ఉండే కష్టమేందో అర్థమవుతుందని మునుముందు మనిషి జీవితం ఎదగడానికి ఒక నిదర్శనంగా తీపి గుర్తుగా ఉండిపోతుందని వారు మాట్లాడారు. గ్రామ సర్పంచ్ చందర్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ చందర్ నాయక్, పాఠశాల చైర్మన్ శివ ప్రధానోపాధ్యాయులు రవి ఉపాధ్యాయులు లక్ష్మణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలకపల్లి పిఎసిఎస్‌కు ప్రతిష్టాత్మక అవార్డుపై ఎమ్మెల్యే కుచ్‌కుల రాజేష్ రెడ్డిఅభినందన



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ సంస్థకు ఇటీవల సహకార రంగంలో ప్రతిభకు గాను ఎన్‌సీడీసీ రీజినల్ అవార్డు 2025 అవార్డు రావడంపై నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ డి భాస్కర్ రెడ్డి, మాజీ డైరెక్టర్లను, సీఈఓ ధర్మ వీరును శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందని మరిన్ని సేవలను రైతులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సంఘం మాజీ చైర్మన్ డి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు వి రాజ మహేందర్ రెడ్డిలతోపాటు సీఈఓ ధర్మవీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## "ఫ్రైడే - డ్రైడే "కార్యక్రమం



**చిన్నంబావి, సూర్య న్యూస్:** మండలంలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఉదయం యధావిధిగా "ఫ్రైడే - డ్రైడే "కార్యక్రమం కార్యక్రమంలో బాగంగా హాస్టల్ ప్రాంగణమంతా వర్కర్స్ శుభ్రం చేశారు.అనంతరం ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ -ఇది గొప్ప ఆరోగ్య కార్యక్రమం.ఈ కార్యక్రమం ఇప్పుడే అని కాకుండా,ఇకముందు కూడా కంటిన్యూగా కొనసాగించాలి. మన హాస్టల్ దాని పరిసరాలు క్రమం తప్పకుండ శుభ్రం చేసుకోవడం ద్వారా సాధ్యమైనంతవరకు మనకు ఎలాంటిరోగాలు, అంటువ్యాధులు దరిచేరవు. కనుక, ఇట్టి మంచి కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటువర్కర్స్, నరేష్, గోవిందు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

**- మార్చి 15 వరకు కొనసాగ నున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా శుక్రవారం నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి థీమ్ అయిన "పరిశుభ్రత" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ప్రారంభించారు. అంతకుముందు అంబేద్కర్ చౌరస్తా నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు విద్యార్థులతో కలిసి పరిశుభ్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానానికి చేరుకుని అక్కడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. త్వరలో వానాకాలం ప్రారంభమయ్యే నేపథ్యంలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని శుభ్రం చేయాలని సూచించారు. మురుగు కాలువలు శుభ్రపరిస్తే దోమలు పెరగకుండా నిరోధించి వ్యాధులను దూరం చేయవచ్చని తెలిపారు. ఈ పది రోజులలో మురుగు కాలువలతో పాటు రోడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచే చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిశుభ్రత మరియు ఫైల్స్ క్లియరెన్స్‌పై చేపట్టిన ఈ పది రోజుల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని అందరూ





విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మార్చి నెల ఆర్థిక సంవత్సరానికి చివరి నెల కావడంతో మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖీమ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఆర్ఓ సీతారాం, డీవైఎస్ఓ సుధీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వేరుశనగకు మద్దతు ధర కల్పించాలని రోడ్డెక్కిన రైతన్నలు





**అచ్చంపేట, సూర్య టౌన్, న్యూస్:** ఆరుగాలం కష్టపడి పండించిన పంట వేరుశనగకు మద్దతు ధర కల్పించాలని రైతులు రోడ్డెక్కారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కు రైతులు వేరుశనగలు తీసుకురాగా మార్కెట్ లో ఉన్న సిండికేట్ వ్యాపారులు వేరు శనగ ధరలు గతం కంటే ఏకంగా ఒకేరోజు రూ,2 వేలు తగ్గించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.చేసేది లేక మా పంటకు మద్దతు ధర కల్పించాలని అందరు రైతులు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి అంబేద్కర్ కూడలి వద్ద రోడ్డు నిబందం చేసి రాస్తారోకో చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు.అయినప్పటికీ రైతులు వినక పోవడంతో అచ్చంపేట సిఐ నాగరాజు అక్కడికి చేరుకుని మార్కెట్ సిండికేట్ దారులు,మార్కెట్ సెక్రెటరీతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని చెప్పడంతో రాస్తారోకో ఆపి అక్కడిని మార్కెట్కు చేరుకున్నారు అనంతరం మార్కెట్ సిండికేట్ దారులు సెక్రెటరీతో మాట్లాడడం జరిగింది.రైతులు మాట్లాడుతూ ఒకేరోజు రెండు వేలు తగ్గించి రైతులను నట్టేట ముంచుతున్నారని వారు ఆవేదనతో మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్‌లో మొత్తం సిండికేట్ వ్యాపారులదే నడుస్తుందని అన్నారు.పట్టించుకునే ఛైర్మెన్‌కు మాగోడు చెప్పుకుందామంటే ఆమె ఎక్కడుందో తెలువదన్నారు. ఇప్పటికైన రైతులకు మద్దతు ధర కల్పించి ఆదుకో వారు కోరారు. పరిశుభ్రతతో పాటు పరిపాలనలో వేగం పెంచేందుకు ఫైల్స్ క్లియరెన్స్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని శాఖలు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది మరియు ప్రజలు కలిసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామానికి నూతన కార్యదర్శిని నియమించాలి

**- ఇంచార్జి కార్యదర్శి సేవలందక ప్రజలు ఇబ్బంది**

**- మండలంలోని పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్**



**మదనపురం సూర్యన్యూస్:** గ్రామ ప్రాంతాల పాలనలో కీలకపాత్ర పోషించే పంచాయతీ కార్యదర్శి లేక తీర్మాలయాపల్లిగ్రామాన్నిపలుసమస్యలు వేధిస్తోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు జి.రవికుమార్ కోరారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మలయాపల్లి గ్రామానికి నూతన కార్యదర్శిని నియమించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం,కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో స్థానిక జిల్లా అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా యూత్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ పథకాల అమలు, పన్నుల వసూలు, రికార్డులు, గ్రామసభల నిర్వహణ వంటి బాధ్యతలు ప్రధానంగా కార్యదర్శులపైనే ఉంటాయని తెలిపారు. దింతో గ్రామానికి కార్యదర్శి నియమకం జరుగకపోవడంతో గ్రామాలలో పాలన సక్రమంగా సాగడం లేదని సూచించారు. గ్రామంలో దోమలు సమస్య,త్రాగునీటి సమస్యలు మరియు తదితర సమస్యలు పట్టించకపోగా గ్రామ కార్యదర్శి లేక పాలన కుంటు పడుతోందని అన్నారు.రామన్ పాడ్ గ్రామ కార్యదర్శిని ఇంచార్జి కేటాయించారని తెలిపారు .కావున తీర్మాలయాపల్లి గ్రామానికి నూతనంగా పంచాయతీ కార్యదర్శి కేటాయించాలని టిఆర్పి పార్టీ డిమాండ్ చేస్తుందని కోరారు.17 గ్రామ పంచాయతీలో ప్రభుత్వ భూములు కబ్జా గురి కాకుండా కంచే ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎండాకాలం సమీపిస్తున్న వేళలో త్రాగునీటి సమస్యలు మరియు భగీరథ పైప్ లైన్ లీకేజీలు మరమ్మతులు చేసి తక్షణమే పరిష్కరించాలని తెలిపారు.గ్రామాలలో ఇసుక రవాణా పర్మిషన్ లేకుండా అక్రమంగా వాగుల నుండి తరలిస్తున్నారని అన్నారు.క్షేత్రస్థాయిలో ఒక ట్రిప్పు ట్రాక్టర్ 4వేలు నుంచి 6వేలు వరకు విక్రయిస్తున్నారని ఆరోపించారు.కొన్ని సంవత్సరాల నుండి అక్రమ దందా కొనసాగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకుండా మామూలు తీసుకుంటూ వారికి సహకరిస్తున్నారని కోరారు. అందువలన సామాన్య పేదలకు ఉచిత ఇసుక మరియు వెయ్యి రూపాయలు ఒక ట్రిప్పు ట్రాక్టర్ ఇసుకను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాలని అన్నారు.

**NAME CHANGE**

I, **GOWD VIJAYA LAXMI C/O SOMA PREMNATH GOWD,** Designation: House Wife, shall henceforth be known as **SOMA JAYALAXMI W/o SOMA PREMNATH GOUD,** for the purpose of correction of wrong entries occurred in **Aadhaar Card No. 6841 5073 8834** due to mistake.

## శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం సందర్శించిన ఎమ్మెల్యే కుచ్ కులరాజేష్ రెడ్డి



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లి మండల కేంద్రంలోని మార్వాకుల కౌండిన్య గౌడ సంఘం సభ్యులు నిర్మాణం చేసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కూచి కులరాజేష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ నిర్వహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు దేవాలయాలు పెద్ద ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, ఎల్లమ్మ తల్లి పూజలు నిర్వహించి శారదమ్మ,ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం - సర్పంచ్ సంపత్ కుమార్



**కోయిలకొండ సూర్య న్యూస్:** మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధికి కృషి చేద్దామని సర్పంచ్ సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న అంకిల్లా గ్రామపంచాయతీ లోని ప్రజాపాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామంలో ఉన్న సమస్యల గురించి పలు అభివృద్ధి పనుల గురించి చర్చించుకోవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రజలతో కలిసి వార్డ్ మెంబర్లు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఉప సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**గద్వాల సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజులు10 సూత్రాలు సమగ్రాభివృద్ధికి మార్గాలుప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 10 కీలక అంశాలతో కార్యాచరణలో భాగంగా గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం గద్వాల పట్టణంలోని 30వ వార్డ్ లో మున్సిప ల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సిం హులు యాద వ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్,కౌన్సిలర్ బంగి ప్రియాంక సుదర్శన్ లతో కలిసి పాల్గొని ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ము న్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి మాట్లా డుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణా ళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు జరిగే కార్యచరణ విధానాన్ని అమలు చేసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని అందుకు మున్సిపల్ అధికారులు సిబ్బం దితో సహా ఒక మార్పుకు పునాదిగా కార్యచరణ చేపట్టాలని చైర్ పర్సన్ సూచించారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ కరాటే సత్యం,మాజీ కౌన్సిలర్లు నరహరి శ్రీనివాసులు, నాగిరెడ్డి మున్సి పల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఐజలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం: 350 మందికి పైగా రోగులకు పరీక్షలు



**ఐజ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు భారీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో ఐదు రకాల ప్రత్యేక విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందించారు. ఇందులో జనరల్ మెడిసిన్, చిన్నపిల్లల వైద్యం, కంటి, పంటి మరియు ఎముకల వ్యాధి నిపుణులు (ఆర్థోపెడిక్) రోగులకు పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. దాదాపు 350 మందికి పైగా రోగులు ఈ శిబిరానికి విచ్చేసి చికిత్స పొందగా, వారందరికీ ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ప్రాథమిక పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం అవసరమని గుర్తించిన కొంతమంది రోగులను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా సాగింది. ఈ వైద్య శిబిరంలో పీహెచ్సీ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొని రోగులకు అవసరమైన సేవలందించారు.

# మామిళ్ళపల్లిలో అంతర్ రాష్ట్ర వృషభ రాజుల పోటీలు

- **ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**
- **ఏఎంఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఉప్పరిపల్లి ఆధ్వర్యంలో అన్నదానం**
- **శివాజీ యూత్ మామిళ్ళపల్లి ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ఏర్పాటు**



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల చివరి రోజు సందర్భంగా అంతర్ రాష్ట్ర వృషభ రాజుల పోటీలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ పోటీలను ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి మొత్తం 12 జట్లు ఈ పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా పోటీ పడ్డాయి. పోటీలలో మొదటి బహుమతిని కృష్ణా జిల్లా గన్నవరం కు చెందిన కాశినేని రాజా చౌదరి జత గెలుచుకుంది. విజేత జట్టుకు లక్ష రూపాయల నగదు బహుమతిని ఎన్నారై బొజ్జ రవీందర్ రెడ్డి, ఉప్పరపల్లి సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి, రెండో బహుమతిని గద్వాల కు చెందిన పచార్ల సంపత్ కుమార్ రెడ్డి జట్టు గెలుచుకోగా, వారికి 80 వేల రూపాయల నగదు బహుమతిని దాత ఎడ్ల నరేష్ యాదవ్, మూడో బహుమతిని కర్నూలు జిల్లాకు చెందిన బాయకాటి బోడన్నజట్టు గెలుచుకోగా, వారికి అయ్యవారిపల్లి సర్పంచ్ జగత్ రెడ్డి 60 వేల రూపాయలు, నాలుగో బహుమతిని గన్నవరం కు చెందిన కాసానేని బాబి చౌదరి జట్టు గెలుచుకోగా, వారికి బాలాపూర్ హైదరాబాద్‌కు చెందిన రికవరీ హాస్పిటల్ ఎండి గోపిరెడ్డి అనురాధ రఘుపతి రెడ్డి 40000 వేల బహుమతి,ఐదవ బహుమతిని హైదరాబాద్ కు చెందిన రోహన్ బాబు జట్టు గెలుచుకోగా, వారికి పెద్దాపురం కు చెందిన గొడుగు యాదయ్య 20 వేల రూపాయలు అందజేశారు. కన్సోలేషన్ బహుమతుల కోసం గ్రామానికి చెందిన తోటపల్లి మహేష్ 15 వేల రూపాయలు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి జట్టుకు దేవస్థాన కమిటీ తరఫున ప్రత్యేక కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ పోటీల సందర్భంగా ఏఎంఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఉప్పరపల్లి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, మామిళ్ళపల్లి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, మామిళ్ళపల్లి సర్పంచ్ మోకురాల మోహన్ గౌడ్, ఉప సర్పంచ్ పానం సైదులు, ఉప్పరపల్లి సర్పంచ్ బొజ్జ గీత అమరేందర్ రెడ్డి, ఉప్పునుంతల సర్పంచ్ సిహెచ్ శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, పాలక మండలి సభ్యులు బుధగం శ్రీనివాసులు గౌడ్, చలమాల గణేష్ గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి, కన్స్టేజ్ ప్రదీప్ ప్రసాద్, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచులు ఇంద్రసేనారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ గంగుల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిశుద్ధ కార్మికుల సేవలను అభినందిస్తూ, సమాజ ఆరోగ్య రక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతపై సామూహిక బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు రమేష్ కుమార్, శ్రీరాములు, అధికారులు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలం లక్ష్మి నరసింహస్వామి దేవాలయం నందు కమిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ



**గద్వాల సూర్య న్యూస్ :** శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని పెద్ద అగ్రహారం నందు అహోబిలం లక్ష్మి నరసింహస్వామి దేవాలయం నందు నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా గద్వాల నియోజకవర్గంలో ప్రత్యేకంగా నిధులు లతో ప్రతి గ్రామాలలో ప్రతి దేవాలయం దగ్గర, మసీదు దగ్గర, చర్చి దగ్గర కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటుచేసి పేద ప్రజలు కూడా కమిటీ హాల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా శుభకార్యాలు జరుపుకోవడానికి కమిటీ హాల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. గద్వాల పట్టణంలో కూడా పలు కుల సంఘాలకు కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగింది. అదేవిధంగా దేవాలయం సమీపంలో కమిటీ హాల్ నిర్మాణం చేయడంతో దేవాలయ ప్రాంగణంలోని ఆ ప్రాంత ప్రజలు వివాహ వేడుకలు శుభకార్యాలు జరుపుకోవడం అన్ని రకాల సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గద్వాల పట్టణ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది భవిష్యత్తులో గద్వాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా నా వంతు సాయసక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల్ మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్ వేదవతి వెంకటేశ్వర రెడ్డి, ముత్యాల లక్ష్మి, చంద్రశేఖర్, గోవిందు, రామలింగేశ్వర కాంమ్లే, ఎం కే సత్యం, మాజీ కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్, నాయకులు గోవిందు, సాయి శ్యాం రెడ్డి, సుదర్శన్ , సంగాల నర్సింహాలు, వినోద్ , ముత్యాల రవి, రవిప్రకాష్ రెడ్డి, పవన్ యాదవ్, చిరు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అందరూ కృషి చేయాలి..

- **ప్రజాపాలనతోనే అభివృద్ధి సాధ్యం..**
- **పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రజలు సహకరించాలి..**
- **కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్..**

**కోస్గి సూర్య న్యూస్:** ప్రజాపాలనతో నే సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్ అన్నారు. శుక్రవారం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కమిషనర్ నాగరాజు తో కలిసి మున్సిపల్ సిబ్బంది,అధికారులు,ఆశ కార్యకర్తలతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా తేది 6వ తేదీ నుండి 99 రోజుల పాటు ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అదే స్ఫూర్తితో కోస్గి మున్సిపాలిటీలో కూడా






అభివృద్ధి పనులు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రజల బాగస్వామ్యంతోనే పట్టణ సమగ్ర కార్యాచరణకు శ్రీకారం చుట్టబోతున్నామని,అందుకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.పట్టణంలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ద్వారా రానున్న మూడు నెలలో కోస్గి పట్టణంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు, సైడ్ డ్రైన్ లలో చెత్త తొలగింపు,వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చింతల సరితా,కౌన్సిలర్లు బెజ్జు సంగీత,భానునాయక్,మాస్టర్ శ్రీనివాస్, నాయకులు ఇద్రిస్,బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్మేట్ క్లబ్ జిల్లాఆవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు - వాటర్ బాటిల్స్ పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** మండలంలోనీ లాల్ కోట గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి పి మురళీకృష్ణ అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పరీక్ష ప్యాడ్లను క్లాస్మేట్ క్లబ్ మరియు జిల్లా ఆవోప సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది వేసవి సమీపిస్తున్నందున విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థులకు వాటర్ బాటిల్ అందించినందుకు ఎంఈఓ పి, మురళి కృష్ణ క్లాస్మేట్ క్లబ్ వారిని మరియు జిల్లా ఆవోప బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది అలాగే జిల్లా కేంద్రంలో ఆవోప ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు పాల్గొన్న విద్యార్థులను కూడా ఎంఈఓ అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి చైర్మన్ అరుణ మహిళా సంఘ సభ్యులు జ్యోతి పాఠశాల సిబ్బంది గంగయ్య శ్రీనివాస్ జయలక్ష్మి సావిత్రి ఈశ్వరయ్య సుమన తదితరులు పాల్గొనడం జరిగింది.

## పర్వతాపూర్‌లో ఆలయానికి భూమి పూజ ఎమ్మెల్యే కుచ్చుకుల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి సూర్య న్యూస్:** తెలకపల్లి మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్ రెడ్డి చెన్నరాయుడు గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు, గుడికి ఎమ్మెల్యే రూ. 5లక్షలు మంజూరు చేశారు, అదే విధంగా ఎమ్మెల్యే వీధి లైట్లు ప్రారంభించారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు తెలకపల్లి ఉప సర్పంచ్ మేరె శ్రీను రేణయ్య యాదవ్ సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేద్దాం - గ్రామ సర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్



**చిన్న చింతకుంట సూర్యన్యూస్:** చిన్న చింతకుంట మండల పరిధిలోని చిన్న వడ్డేమాన్ గ్రామంలో ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా శుక్రవారం మొదటి థీమ్ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంను గ్రామసర్పంచ్ వట్టెం స్వప్న శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు ప్రజాప్రతినిధులు మహిళలు అందరు కలిసి పార్టీలకతీతంగా ఐక్యమత్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని ఆమె తెలిపారు 99 రోజులపాటు నిర్వహించే ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతము చేసేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో కష్టపడి పని చేయాలని ఆమె తెలిపారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మండల నాయకులు వట్టెం శివకుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి కేశవులు, ఉపసర్పంచ్, వినోద్, వార్డు మెంబర్స్ , దేవమ్మ, కల్పన, చిన్నారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైఖ్య భవనానికి భూమి పూజ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని కాకర్లపహాడ్ గ్రామం లో నూతన మహిళా సమైఖ్య భవన నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ బాలయ్య ఆధ్వర్యంలో భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంబేద్కర్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, నాయకులు మైనుద్దీన్, సంజీవరెడ్డి, గోపాల్, నర్సింలు, మాధవులు, గ్రామ మహిళా సమైఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఏమైంది..

### - ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచు వార్డు నెంబర్లతో ఆయా శాఖల అధికారులతో సమావేశం



**సూర్య న్యూస్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన వార్డు నంబర్లు స్థానిక అధికారులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను మున్సిపాలిటీ ఎన్నికల అనంతరం భరోసా విడుదల చేస్తామని సీఎం స్వయంగా మాట్లాడిన నేటికీ రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని వార్డ్ నెంబర్లు సమావేశంలో ఆరోపించారు. జోగులాంబ గద్వాలజిల్లాలోని అలంపూర్ నియోజకవర్గంలో అన్ని గ్రామపంచాయతీలోనూ శాఖల అధికారులతో సమస్యలపై సమన్వయంతో. అధికారులు వార్డ్‌నెంబర్లు చర్చించుకునే ప్రగతిపై ప్రణాళిక రూపొందించేందుకు పంచాయతీ కార్యదర్శి సురేష్ చర్యలు తీసుకుపోయినట్లు వారు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు ప్రజాప్రతితులు అధికారులతో సమస్యలపై చర్చించుకోవడం జరిగింది. పరిశుభ్రత దృష్టి పెట్టేందుకు వార్డు నెంబర్లు సర్పంచులు స్వయంగా పరిశుభ్రత కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. వ్యవసాయ విస్తారనాధికారి శిరీష మాట్లాడుతూ. కొత్తగా రైతులు చేసుకున్నట్లయితే రైతు బీమా రైతు భరోసా పథకంలో నమోదు చేసుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలంటే కచ్చితంగా ఫార్మేషన్ రిజిస్టర్ నమోదు చేసుకోవాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సర్పంచులు వార్డు నెంబర్లు స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గ్రామ సర్పంచ్ ఆనంద్



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు మార్లభీడు గ్రామ సర్పంచ్ ఆనంద్ తను సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఏదో పని చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించారు గ్రామస్తులు అంటూ వ్యాధుల బారిన పడకుండా గ్రామంలో ఉన్న మురుగు కాలువలను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యారు. గ్రామంలో ఉన్న అంతర్గత రోడ్లను బాగు చేసే పనిలో ఉన్నారు. రోడ్లపై చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్య కార్మికులతో డ్రైనేజ్ కాలువలను బాగు చేయిస్తున్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాకపోయినప్పటికీ తన సొంత డబ్బుతో గ్రామంలో ఉన్న అంతర్గత రోడ్లకు, మరమ్మత్తులు, మట్టి రోడ్లు వేయిస్తున్నారు. మునిపెన్నడు లేని విధంగా ఈ సర్పంచ్ చేయని విధంగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నాడు. ఏది ఏమైనప్పటికీ కష్టం తెలిసిన వ్యక్తి కాబట్టి ఎవరికి కష్టం రాకుండా చూడడమే నా ముందున్న కర్తవ్యం అంటూ నన్ను ఎంతో నమ్మకంతో గెలిపించిన మా గ్రామస్తుల రుణం తీసుకోవడం నా ప్రథమ కర్తవ్యం అంటున్నారు

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈవీఎం గోదాం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి
### - త్రైమాసిక తనిఖీలు భాగంగా ఈవీఎం గోదామని పరిశీలించిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాములోని ఈవీఎం లను త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెల్సుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోదాం తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే శుక్రవారం నాడు గోదాంలోని ఈవీఎంలను త్రైమాసిక తనిఖీ చేసినట్లు చెప్పారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, రెవెన్యూ అధికారులు చక్రపాణి, సీ సెక్షన్ సిబ్బంది రాజేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుంచి లక్ష్మయ్య, శంకర్, కాంగ్రెస్ నుంచి వేనా చారి, సిపిఎం నుంచి పరమేశ్వర్ చారి, బీజేపీ నుంచి కుమారస్వామి, ఆంజనేయులు, బీ ఆర్ ఎస్ నుంచి గట్టు యాదవ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ముగిసిన బసవేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### - అగ్నిగుండం ప్రవేశం
### - శివపార్వతుల కల్యాణం
### - ముగిసిన వాలీబాల్ టోర్నీ





**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పల్లెగడ్డ గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆది బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం స్వామివారికి అమృతాభిషే కంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండం ప్రవేశ కార్యక్రమం జరిగింది. మండలంలోని పలు గ్రామాలలో నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో నడిచి మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఆలయంలో వేద పండితులు స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీ గురువారం రాత్రి ముగిసింది. పురుషుల విభాగంలో విజేతగా తిరుమలాపూర్ జట్టు నిలువగా, రన్నర్‌గా నవాబుపేట జట్టు నిలిచింది. మహిళా విభాగంలో విజేతగా సిద్దిపేట జట్టు కైవసం చేసుకోగా, రన్నర్‌గా రంగారెడ్డి జట్టు నిలిచింది. విజేతలకు షీల్డ్ తో పాటు నగదు బహుమతిని ప్రముఖులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలరాజు,ఎస్సై విక్రమ్, గ్రామ పెద్దలు జంగయ్య, ప్రతాప్, సత్తయ్య, రాములు, ఉప సర్పంచ్ యాదయ్య, పూజారులు వీరన్న, రాజలింగం, అభి, నర్సింలు, సత్యం, రవిచందర్, శ్రీకాంత్ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నాగర్‌కర్నూల్, ఎడ్యుకేషన్, సూర్యన్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంతటి లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతుల్లో పాఠాలు బోధిస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల పాత్రను స్వయంగా అనుభవిస్తూ విద్యాబోధనలో చురుకుగా పాల్గొన్నారు. నిజ జీవితంలో ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను ఎలా బోధిస్తారు, తరగతులను ఎలా నిర్వహిస్తారో తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు మంచి అనుభూతి పొందారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జిహెచ్ఎం శ్రీకాంత్ శెట్టి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయులుగా ఎదిగి సమాజానికి జ్ఞానం పంచాలని ఆశీర్వదించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కుమ్మరి శీను, ఉపసర్పంచ్ శివ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా బి. పరమేశ్వర్ ప్రధానోపాధ్యాయుడిగా, సి. నవీన్ కలెక్టర్‌గా, కోళ్ల అనిత డిఇఓగా, గాయత్రి ఆర్జెడిగా బాధ్యతలు నిర్వర్తించారు. అదేవిధంగా 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు షంషోద్దీన్, తిరుపతి రెడ్డి, ఎం. జాన్య, గుడిపల్లి నిరంజన్, సందీప్ రావు, ఆదిత్య, వెంకటేష్, శైలజ, పీడీ రమేష్ బాబు, ఫరీదా బేగం, హైమావతి, విష్ణు, మత్సంధర్ తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పర్యావరణ, పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు అధికారులు మరియు విద్యార్థులు ర్యాలీ



**వీపనగండ్ల సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య, పర్యావరణ, పరిరక్షణ, పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అధికారులు అవగాహన ర్యాలీ చేపట్టారు. గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు, తడి –పొడి చెత్త వేరు నిర్మూలన, ప్లాస్టిక్ నియంత్రణ వంటి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలతో పాటు గ్రామాలు కూడా పరిశుభ్రంగా ఉండాలి. అని అధికారులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల పార్వతమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలపీరు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రగతి ప్రణాళిక ర్యాలీ ఘనంగా ప్రారంభం



**రేవల్లి సూర్య న్యూస్ :** గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా శుక్రవారం ఉదయం రేవల్లి మండల కేంద్రం లో ఎంపీడీఓ కీర్తన ఆధ్వర్యంలో పారిశుధ్య డ్రైవ్ ప్రారంభ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాల నుండి బస్టాండ్ లోని యూనియన్ బ్యాంక్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం సమీపం వరకు చేశారు.ఎంపీడీఓ కీర్తన మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక బ్యానర్ ప్రదర్శించారు .ఈ ప్రణాళిక లో భాగంగా మార్చ్ 06 తేది నుండి మార్చి 15 వరకు రహదారుల శుభ్రత, కాలువల పూడికతీత, ప్రభుత్వ భవనాల క్లీనింగ్, బ్లీచింగ్–సున్నం, నీటి ట్యాంకుల శుభ్రత వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీలో ఎంపీడీఓ తో పాటు మండల తహసీల్దార్ లక్ష్మీదేవి,ఇతర ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు కొండాపూర్ గిరిజన విద్యార్థులు

**ధన్వాడ సూర్య న్యూస్ :** రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన గురుకుల విద్యార్థుల ఎంపిక అయినారు. ఈనెల 7 నుండి 9వ తారీకు వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు నందు జరుగు రాష్ట్రస్థాయి 69వ ఎస్ జి ఎఫ్ 14 సంవత్సరాల లోపు బాలుర సాఫ్ట్బాల్ పోటీలకు పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన పాఠశాల నుండి ఏడవ తరగతి చదువుతున్న వికేష్, విగ్నేష్ మరియు అభిరాం ఎంపిక కావడం జరిగింది. వీరి ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపల్ రాజారాం, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సాంబియా నాయక్,పిడి రామ్మోహన్ గౌడ్,పిఈటి ఆంజనేయులు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## పదర జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్ ఎస్ సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన కానిస్టేబుల్ జబ్బు వెంకటేష్





**పదర. సూర్య న్యూస్ :** పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు కానిస్టేబుల్ జబ్బు వెంకటేష్ పదిహేను వేల రూపాయల సొంత ఖర్చులతో 50 మంది ఎస్ఎస్సి విద్యార్థులకు ఫ్యా డ్లు .పెన్నులు. పెన్సిల్స్. రబ్బర్. ఎలేజర్. షాప్ మార్ . తదితర స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జబ్బు వెంకటేష్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊరుకు చదువుకున్న పాఠశాలకు కొంతైనా సేవ చేయాలనే ఉద్దేశంతో ఎస్ఎస్సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ చేయడం జరిగిందని నా జీవిత కాలం ప్రతి సంవత్సరం ఎస్ఎస్సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తానని ఆయన అన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి ఇటు తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ఆపద్బాంధవుల ఫౌండేషన్ ద్వారా ఎన్నో సమాజ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం తను రాసిన వన్నెరుమాల్ అనే పుస్తకాన్ని పాఠశాల ఉపాధ్యాయులచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వనజ. పిఈటి పాఠశాల ఆంజనేయులు. పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి. గోపాల్. లక్ష్మణ్. యాదమ్మ. బాలమణి. శంకర్. పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలకు చీపురు పట్టి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలకు చీపురు పట్టి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన మొదటి థీమ్ "పరిశుభ్రత" కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో కలెక్టర్ చీపిరి పట్టి ప్రారంభించారు. శుక్రవారం ఐడీఓసి కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా చీపిరి పట్టి అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుండి మార్చి 15వ తేదీ వరకు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయ పరిసరాలు, గదులు, రికార్డు గదులు పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన ఫైళ్లు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మురికి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ముందుగానే గుర్తించి వాటిని శుభ్రం చేయాలని తెలిపారు. ఈ పది రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మురుగు కాలువలు, రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిశుభ్రత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## గంట్రావుపల్లిలో గ్రామంలో వరుస దొంగతనాలు

**- ప్రజల భద్రతపై గ్రామ యువత ఆగ్రహం - సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని వినతి**



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలపరిధిలోని గంట్రావుపల్లి గ్రామంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఇటీవల రాత్రి సమయంలో దుండగులు ప్రవేశించి దొంగతనాలకు పాల్పడుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ ఆవరణలో నిల్వ ఉంచిన టేక్ కట్టెలను దుండగులు దొంగలించటం గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనల నేపథ్యంలో గ్రామ యువత, గ్రామ ప్రజలు శుక్రవారం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో భద్రతా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని, వరుసగా జరుగుతున్న దొంగతనాలపై ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే దొంగతనాలకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.గ్రామంలో భద్రతను కట్టుదిట్టం చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని దొంగతనాలు జరిగే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలోని ముఖ్య కూడళ్లు, ప్రధాన రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలలో తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ అధికారులను కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగలను గుర్తించి గ్రామంలో శాంతిభద్రతలు కాపాడవచ్చని వారు అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల భద్రతపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ యువత హెచ్చరించారు. సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ల సుధాకర్ రావు, బాపనిపల్లి సత్యనారాయణ వార్డు సభ్యుడు,సాయి ప్రకాష్ గుంటి, జిశివ, ఎం బాలు తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లి మండలంలో రోడ్డు ప్రమాదం

**- ఇద్దరు మృతి 8 మందికి తీవ్ర గాయాల,**

**- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**- ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ**





వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్: గురువారం రాత్రి రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెంద మరో 8 మందికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది ఈ క్రమంలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు హైదరాబాద్ నుంచి నేరుగా ఆసుపత్రికి చేరుకుని ప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. కొంకలపల్లి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ కురుమూర్తి తనకుటుంబ సభ్యులుతో జనుంపల్లిలోని మంత్రాలమ్మ అమ్మవారికి పూజలు చేసి తిరిగి వస్తున్న సమయంలో జనుంపల్లి కొంకలపల్లి మధ్యన గల ఏదుల టర్నింగ్ లో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వీరి ఆటోను ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి మృతి చెందిన వారిలో వెంకటస్వామి, సుమిత్ర ఉన్నారని వారు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతదేహాలను చూసిన అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సైతం పరామర్శించు నాణ్యమైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వపరమైన ఆర్థిక సహాయం అందిన చూస్తామని ఆయన చెప్పారు కార్యక్రమంలో రేవల్లి మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజపాలన కార్యక్రమంలో భాగంగా 'ఆరోగ్య మిషన్ 99' కింద వెద్య శిబిరం ఏర్పాటు

**వీపనగండ్ల సూర్య న్యూస్ :** వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'ఆరోగ్య మిషన్–99' విభాగం కింద కమ్యూనిటీ హాల్ సెంటర్ లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ సతీష్ పిల్లల వైద్య నిపుణులు,డాక్టర్ మనీషా జనరల్ మెడిసిన్,డాక్టర్ అయోషా ప్రసూతి మరియు గైనకాలజీ నిపుణులు, డాక్టర్ శ్రావ్య నేత్ర వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో నేత్ర వైద్య విభాగంలో పదిమందికి, గైనకాలజీ భాగంలో 18 మందికి, జనరల్ మెడిసిన్ విభాగంలో 60 మందికి, పిల్లల వైద్య విభాగంలో 22 మందికి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 110 మందికి, వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే సిబ్బంది యొక్క లక్షణం అని పేర్కొన్నారు.



## "ఫ్రైడే - డ్రైడే "కార్యక్రమం



**చిన్నంబావి, సూర్యన్యూస్:** మండలంలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఉదయం యధావిధిగా "ఫ్రైడే -డ్రైడే "కార్యక్రమం కార్యక్రమంలో బాగంగా హాస్టల్ ప్రాంగణమంతా వర్కర్స్ శుభ్రం చేశారు.అనంతరం ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ -ఇది గొప్ప ఆరోగ్య కార్యక్రమం. ఈ కార్యక్రమం ఇప్పడే అని కాకుండా,ఇకముందు కూడా కంటిన్యూగా కొనసాగించాలి. మనహాస్టల్ దాని పరిసరాలు క్రమం తప్పకుండ శుభ్రం చేసుకోవడం ద్వారా సాధ్యమైనంతవరకు మనకు ఎలాంటిరోగాలు, అంటువ్యాధులు దరిచేరవు కనుక, ఇట్టి మంచి కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటువర్కర్స్, నరేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు. బాత్రూమ్స్, టాయిలెట్స్ శుభ్రం చేస్తున్న వర్కర్స్.

## హనుమంతు కుటుంబ సభ్యులను పరామర్శించిన సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సి అనురాధ



**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల పరిధిలోని బ్రహ్మగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సిబిఎం ట్రస్టు చైర్మన్ డాక్టర్ సి అనురాధ శుక్రవారం నాడు బ్రహ్మగిరి గ్రామానికి వెళ్లి మృతి చెందిన హనుమంతుకు నివాళులర్పించారు. అనంతరం హనుమంతు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించారు. అదేవిధంగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్. మాజీ ఎంపీటీసీ మల్లికార్జున్. మాజీ వైస్ ఎంపీపీ ప్రణీత. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కుంద మల్లికార్జున్. తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు ఉన్నారు.

## నిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీనివాసులను పరామర్శించిన సర్పంచ్



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పిల్లి శ్రీనివాసులు అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పిల్లి పల్లవి శేఖర్ పరామర్శించారు.ఆసుపత్రికి వెళ్లి శ్రీనివాసుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని ఇంటికి చేరాలని ఆకాంక్షిస్తూ అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు పిల్లి విగ్నేయ సాయినాథ్ లు శ్రీనివాసులను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ ప్రజల తరఫున బిజినాపల్లి ఈశ్వరయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీనివాసులు త్వరగా కోలుకోవాలని తిరుమలాపూర్ గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## పశువుల మేతకు రైతుల కష్టాలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** ప్రస్తుత సమయంలో రైతులు పశువుల మేత కోసం నానా తిప్పలు పడుతున్నారు నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని రైతు లు అచ్చంపేట నియోజకవర్గంలోని రైతుల వద్దకు వెళ్లి యాసంగి వేరు శనగ పంట మేతను మాట్లాడుకుని ట్రాక్టర్లలో నింపుకొని తమ సొంత గ్రామాలకు తరలిస్తున్నారు ఒక్కో ట్రాక్టర్‌కు పశుల మేతకు రూ. 20 వేల పైగా ఖర్చు అవుతున్నట్టు రైతులు చెప్తున్నారు, నాగర్‌కర్నూల్ ప్రాంతంలో ఈసారి పెద్దఎత్తున మొక్కజొన్న పంట సాగు చేయడంతో పశువుల మేత కష్టాలు ఎదురవుతున్నాయని పలువురైతులు వాపోయారు అచ్చంపేట నుంచి తెలకపల్లి మీదుగా కొన్ని రోజులుగా రోజుకు 20 ట్రాక్టర్లకు పైగా పశువుల మేత ను తరలిస్తున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు రెండు రోజుల్లో జాబ్ కార్డులు



**అచ్చంపేట సూర్యన్యూస్:** ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పలుమార్పులు చేస్తూ వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ గ్రామీణ్ రోజుగా అండ్ అజీవికా మిషన్గా మార్పు చేసింది పని దినాలు 125 రోజులకు పెంచుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు చేయాలంటే కచ్చితంగా జాబ్ కార్డు కలిగి ఉండాలని, రెండు రోజుల్లో ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకున్న కూలీలకు జాబ్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం అధికారులకు కచ్చితంగా ఆదేశాలు జారీ చేసింది.

## సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అప్పాయిపల్లి సర్పంచ్ విజయకృష్ణ బాధితుని కుటుంబానికి ఎల్ ఓ సి అందజేత



**లింగాల, సూర్య న్యూస్ :** ఆరోగ్యపరమైన సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం వండిదని అబ్బాయి పల్లి సర్పంచ్ విజయ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన బతికే బాలయ్య ముదిరాజ్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆరు లక్షల రూపాయలు ఎల్ ఓ సి పత్రాలను బాధిత కుటుంబానికి అందజేశారు. సర్పంచ్ విజయ కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పాయి పల్లి గ్రామానికి చెందిన బతికే బాలయ్య ముదిరాజ్ అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల నుండి నాగర్కర్నూల్ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. అక్కడి డాక్టర్ లు బాధితునికి పరీక్షించి పరిస్థితి విశమంగా ఉందని చెప్పడంతో విషయాన్ని అచ్చంపేట శాసనసభ్యులు వంశీకృష్ణ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మెరుగైన వైద్యం కొరకు పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రి సుపరిడెంట్ తో మాట్లాడి వెంటనే ఎమర్జెన్సీ లో జాయిన్ చేయించి చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాలయ్య ను పరీక్షించిన వైద్యులు కిడ్నీ సమస్య ఉండడంతో శస్త్ర చికిత్స చేసినట్లు తెలిపారు.బాధితుని వెంట కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగిలి నిరంజన్, ఉపసర్పంచ్ వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, రామావత్ చందర్,గంజి భాస్కర్, లక్ష్మణ్, వార్డ్ మెంబెర్స్, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు. బాధితుని ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తమ కుటుంబానికి ఆదుకుంటూ తగిన వైద్య సేవలకు ఏర్పాటు చేయించడంతో పాటు తక్షణ సహాయ నిధి ఎల్ వో సి చెక్కును మంజూరు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై ర్యాలీ

గోపాలపేట సూర్య : గోపాలపేట మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై శుక్రవారం మొదటి రోజు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశానుసారం మండల స్థాయి అధికారులు ర్యాలీ నిర్వహించారు 99 రోజులపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు 99 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ ఆయుష్ అంజుమ్ తాసిల్దార్ తిలక్ రెడ్డి ఉపాధి హామీ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది పెళ్లి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

## ఘనంగా బాలగోపాల్ రెడ్డి 4వ వర్ధంతి నిరంతరం కార్మికులకు అండగా ఉండి పోరాడిన నాయకుడు బాలగోపాల్ రెడ్డి: ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు



**గద్వాల సూర్య న్యూస్ :** శుక్రవారం నాడు గద్వాల్ జిల్లా కేంద్రంలోని నల్లకుంటలోని లారీ హమాలీ యూనియన్ (ఏఐటీయూసీ) అడ్డ లో ఘనంగా బాలగోపాల్ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు కార్మికులందరితో కలిసి ఆయన యొక్క వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం బాలగోపాల్ రెడ్డి చేసిన కృషిని కొనియాడుతూ 40 ఏళ్లుగా గద్వాల జిల్లా నడిగడ్డలో కార్మికులకు సంఘాలు పెట్టి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించారని కొనియాడారు బాలగోపాల్ రెడ్డి ఎన్నడు డబ్బు కోసం పాకులాడకుండా నిస్వార్థంగా కార్మిక కర్షక ప్రయోజనాలతో పాటు గద్వాల అభివృద్ధి కొరకు అనేక ఉద్యమాలలో ముందుండి పోరాటం సాగించారని పేర్కొన్నారు ఇలాంటి బాలగోపాల్ రెడ్డి మరణం గద్వాల జిల్లాకు తీరని లోటని ఆయన మరణించి నాలుగేళ్లయిన ఇంకా ఆయన జ్ఞాపకాలు మన మధ్యనే ఉన్నాయని తెలిపారు ఇలాంటి వ్యక్తికి మనం ఘనమైన నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఆయన కలలుగన్న పోరాటం చేసిన విధానాలకు అనుగుణంగా మనమందరం పాట పడినప్పుడే ఆయనకు మనం ఘనమైన నివాళులర్పించినట్లుగా ఉంటుందని కార్మికులందరూ ఇలాంటి నిస్వార్థ నాయకుడిని మరవరాదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లారీ అమాలి యూనియన్ నాయకులు నారాయణ వెంకటేష్ రంగన్న కాంగ్రెస్ నాయకుడు టి డి రాజు, ఎల్ఐసి సత్యరాజు, హమాలీలు పాండు, రాజు, నరసింహులు, వెంకట రాములు, బాలగోపాల్ రెడ్డి మనుమడు అశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ర్యాలీ - ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్



**చిన్నంబావి సూర్య న్యూస్ :** చిన్నంబావి మండల కేంద్రంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం తొలి రోజు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీవో,రామస్వామి, ఏపీవో ధనుంజయ రాజు ర్యాలీని ప్రారంభించారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు చిన్నంబావి మండలంలో 99 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, అర్హులైన వారంతా లబ్ధిదారులుగా మారాలని ఆకాంక్షించారు. ర్యాలీ అనంతరం మండల అధికారులు విద్యార్థులు, కాలనీ వాసులతో కలిసి ప్రతిజ్ఞ చేపట్టించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం, మంచినీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఆపరేటర్ సంపంగి ఈశ్వర్, రెవెన్యూట సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## చాకల్‌పల్లిలో ధ్వజస్తంభ ప్రతిష్ట



**గోపాలపేట న సూర్య :** మండలపరిధిలోని చాకల్‌పల్లి గ్రామంలో అత్యంత వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టించారు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద పండితులతో అత్యంత వైభవంగా సాంప్రదాయ బద్ధంగా ప్రతిష్టించి ప్రత్యేకపూజలుచేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది గ్రామస్తులు తమ బంధువులను పిలిపించుకొని పూజలో పాల్గొన్నారు.

## చందాపూర్‌లో గ్రామసభ



**కోయిలకొండ సూర్య న్యూస్:** ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక లో భాగంగా మండలంలో ఉన్న చందాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ రమేష్ యాదవ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజాపాలనలో చేపట్టే కార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న ప్రజలు అందుబాటులో ఉండి ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవి కుటుంబంలో కారుచీకట్లు



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, ఐజ మండలం, చిన్న తాండ్రపాడు గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన ప్రముఖ మెకానిక్, ఐజ మెకానిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి బోయ సత్యం (మెకానిక్ సత్యం) శుక్రవారం తెల్లవారుజామున 05:00 గంటలకు గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. నిన్నటి వరకు అందరితో కలివిడిగా ఉంటూ, వృత్తి పట్ల ఎంతో అంకితభావంతో పనిచేసే సత్యం ఇలా అకాల మరణం చెందడం స్థానికులను, తోటి మెకానిక్ మిత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మరణం మెకానిక్ రంగానికి మరియు సంఘానికి తీరని లోటు అని తోటి సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండి అందరినీ సాకుతున్న సత్యం మరణంతో ఆయన భార్య, ఇద్దరు కుమారులు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో అనాథలుగా మిగిలిపోయారు. రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద కుటుంబం, ఇంటి యజమానిని కోల్పోవడంతో వీధిన పడింది. ఆ చిన్న పిల్లల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకమైంది. బోయ సత్యం కుటుంబ పరిస్థితిని గమనించి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందించాలని గ్రామ పెద్దలు, ప్రజలు కోరుతున్నారు. అలాగే దాతలు, స్వచ్ఛంద సంస్థలు కూడా తమకు తోచినంత సాయం అందించి, ఆ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే ప్రజలు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆరోగ్య శిబిరం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పంది జ్యోతి



**ధన్వాడ సూర్య న్యూస్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆరోగ్య శిబిరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధన్వాడలో గ్రామ సర్పంచ్ పంది జ్యోతి ఈ ఆరోగ్య శిబిరం ప్రారంభం చట్టసినారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో వైద్యానిపుణులతో నిర్వయించడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో 120 మంది ప్రజలకు వైద్య పరిక్షలు నిర్వహించి రక్త పరిక్షలు చేసి మందులు మాత్రలు పంపిని చెయ్యడం జరిగినది. ఈ శిబిరంలో డాక్టర్ అమిత డాక్టర్ రాకేష్ ,డాక్టర్ కార్థిక్ ,డాక్టర్ సునిల్ పాలుగోన్నారు. ఈ శిఖరం స్థానిక డాక్టర్ అనుష మరియు యంఎల్ హెచ్ పి లు మునిర్వమద్ అనురాధ నందిణి మరియు యం పి హెచ్ ఓ కతలప్ప వైద్య సిబ్బంది ఎఎన్ యం లు మరియు ఆశలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే ప్రజా పాలన.. సర్పంచ్ సుజాత ఆనంద్



**కోయిలకొండ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమం కోసం ప్రజా పాలన ఏర్పాటు చేసిందని సర్పంచ్ సుజాత ఆనంద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కోయిలకొండలో ప్రజా పాలన " ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, రామస్వామి, మోహన్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## మందులపై జిఎస్టి నీ ఎత్తివేయాలి

### - నేటి నుంచి రాష్ట్ర మహాసభలు

### - టీ ఎం ఎస్ ఆర్ యు



**పాలమూరు సూర్య న్యూస్:** నేటి నుంచి రెండు రోజులపాటు తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ రాష్ట్ర మహాసభలు నగరంలోని తెలంగాణ చౌరస్తా శివం కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, భానుకిరణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సింధు హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ల వల్ల ఉద్యోగ భద్రతకు తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు.సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును హరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976 ను నిర్వీర్యం చేయడం వల్ల మెడికల్ రిప్స్ అనేక హక్కులు కోల్పోతున్నారని, వెంటనే మందులపై జిఎస్టి పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.సమాజ ఆరోగ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న మెడికల్ అండ్ సేల్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలు వెంటనే పరిణలోకి తీసుకొని చర్చల ద్వారా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సీనియర్ నాయకులు కిళ్ళే గోపాల్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ రాజ్ భట్ ,ఉప ప్రధాన కార్యదర్శి ఏ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు గుండా శ్రీనివాస్ , వి శ్రీనివాస్ ,రాష్ట్ర కోశాధికారి దుర్గాప్రసాదరావు, స్పెషల్ ఇన్విటీ పీ వియస్ ఏ.ప్రసాద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్ ,శోభన్ యాదవ్ పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక



**నవాబుపేట్ సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6వ,తేదీ నుండి జూన్ 12వ,తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక పేరిట 99రోజుల కార్యాచరణ శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, పాలకమండలి సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది పరిసరాల పరిశుభ్రత, ఇంటింటికి చెత్త సేకరణ,డ్రైనేజీల శుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు

### - డిస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు తగ్గిస్తారన్న అపోహ వద్దు

### - టి యు డబ్ల్యు జే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్లు అందజేయాలని టియుడబ్ల్యు జే (ఐజెయూ)రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో,డెస్క్ జర్నలిస్టు, ఉర్దూ మీడియా విభాగాల్లో వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్కడిటేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 252 లో లోపాలు ఉన్న కారణంగానే యూనియన్ తరపున ముందుగానే ప్రభుత్వం, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఇప్పటికే కొన్ని సవరణలు చేసినట్లు తెలిపారు. డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ల కేటాయింపులో కోత పెడుతున్నారని అపోహలు ఉండొద్దన్నారు. విషయాన్ని ఇప్పటికే ఐ అండ్ పి ఆర్ కమిషనర్ తో పాటు సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటీవల డిస్కు జర్నలిస్టులు చేపట్టిన నిరసన కార్యక్రమాలకు టీయూడబ్ల్యుజే తరఫున 100% మద్దతు ప్రకటించామన్నారు. జర్నలిస్టుల పక్షపాతి టియుడబ్ల్యుజే : టియుడబ్ల్యు జే గత ఆరున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుల పక్షపాతిగా వ్యవహరిస్తుందని, ఏ ప్రభుత్వానికి ఏ పార్టీకి కొమ్ముకాయదని విరాహత్ అలీ స్పష్టం చేశారు. మండల విలేకరులకు అక్రెడేటేషన్ కార్డు అందేలా కృషి చేసిన యూనియన్ టీయూబ్ల్యూజె అని గుర్తు చేశారు. రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్రెడిటేషన్ విషయంలోనే కాదు, ఆరోగ్యం విషయంలోనూ తమ యూనియన్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ నుంచి డెస్క్ జర్నలిస్టుల నుంచి రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ కు వినతి పత్రాలు అందజేశారు. జీవోలో సవరణలు చేయాలని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణయ్య, యూనియన్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాటం నాగరాజుగౌడ్, ఎన్ సతీష్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా, జిల్లా కోశాధికారి జిల్లెల రఘు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత- శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం శుక్రవారం"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థలలో ఈ నెల 3 నుండి నుండి 15 వరకు వరకు "పరిసరాల పరిశుభ్రత" కార్యక్రమం నిర్వహిస్తామని మహబూబ్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలోని డివిజన్ 31 లో మహబూబ్ నగర్ శాసన సభ్యులు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ మేయర్ గుమ్మడాల మమత ,డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మరియు కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ శాసన సభ్యులు, యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంతేకాకుండా అందరు కార్పొరేటర్లు క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటిని నగర పాలక సంస్థ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించు కోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థలోని వార్డు నెం. 2, 3, 1, 16, 27, 31 లలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా ఐ డి ఓ సీ లో జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పి. దామోదర రాజనర్సింహా చేతుల మీదుగా నిన్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" సంబంధించిన పోస్టర్లు 8 న నిర్వహించే 5 కే రన్ కు సంబంధించిన టీ-షర్ట్ ను విడుదల చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార సంక్షేమ పథకాల అమలు కోసమే, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం :

### - ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర సూర్య న్యూస్ :** పట్టణాలు, గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమం.చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా నేడు దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో . ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి. స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నరూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను రూపొందించిందని, 99రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. 99 రోజుల యాక్షన్ ప్లాన్ గా 5 దశల్లో 5 ప్రత్యేక కార్యక్రమాలు 99 రోజులు జరుగుతాయని తెలిపారు. ఏప్రిల్ 2 గ్రామసభలు గ్రామస్థాయి కార్యక్రమాలు ఏప్రిల్ 16 మండల స్థాయి కార్యక్రమాలు, మే 2 నియోజకవర్గస్థాయి కార్యక్రమాలు, మే 22 జిల్లాస్థాయి కార్యక్రమాలు, జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరుగుతాయని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమాలను..అధికారులు అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. ప్రజాపాలన-పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పారిశుద్ధ్యం మరియు ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ ఉ అలైవ్ (రోడ్డు భద్రత), సంక్షేమం, పిల్లల రక్షణ మరియు డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం మరియు వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం చేసే ఈ ప్రణాళికలో ప్రజలందరూ అందరు భాగస్వాములవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రైతు రుణమాఫీ, క్వింటాల్ కు 500/- రూపాయల బోనస్, 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, హాస్టల్ లో ఉన్న విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంపు, కాస్మోటిక్ చార్జీలు పెంపు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తదనంతరం దేవరకద్రలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో. దేవరకద్ర మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్మాయిల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రానికి చెందిన టైలర్ ఇస్మాయిల్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శుక్రవారం సాయంత్రం అమ్రాబాద్ కు వచ్చి ఇస్మాయిల్ ఇంటి దగ్గరికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ సర్పంచ్ చిగుళ్ల కోటయ్య. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ లింగం గౌడ్. ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం...



**మక్తల్ సూర్య న్యూస్ :** లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సత్యాంజనేయులు ఆధ్వర్యంలో ప్రోగ్రాం చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో శుక్రవారం లయన్స్ భవన ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా సుమారు వంద మంది వరకు కంటి పరీక్షలు చేయించుకోగా... దాదాపు 60 మంది వరకు కంటి శస్త్ర చికిత్సల కోసం పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కి తరలించామని తెలిపారు. ఇప్పటి వరకు వేలాది మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ కుమార్, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, అంబాదాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**ధన్వాడ సూర్య న్యూస్ :** వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా ధన్వాడ మండల రైతులకు మరికల్ రైతు వేదికలో పవర్ స్ప్రేయర్స్, రోటవేటర్స్, కల్టివేటర్ మొదలగు వ్యవసాయ పనిముట్లు రాయితి పై పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివ రెడ్డి, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి సహకరించలని మంత్రికి వినతి

## మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు.సూర్య న్యూస్ :** పెబ్బేర్ మున్సిపల్ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమతి ఎల్లారెడ్డి, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, వనపర్తి డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మహబూబ్ నగర్ లోని మంత్రి నివాసంలో జరిగిన భేటీలో మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు కీలక సమస్యలపై చర్చించారు. ?ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు మరిన్ని నిధులు అవసరమని మంత్రికి వివరించారు. ?చైర్మన్ విజ్ఞప్తిపై ఇన్చార్జి మంత్రి సానుకూలంగా స్పందించారు. పట్టణ ప్రగతిలో భాగంగా ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల నివేదికలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి అన్నారు.

## ఘనంగా పంచమ సిద్ధలింగేశ్వర స్వామి రథోత్సవం



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని నేరడగం గ్రామంలో పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠం (జాతర) ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి రథోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. పుష్పాలు , తోరణాలతో అలంకరించి రథోత్సవంపై ఉత్సవ విగ్రహం ఉంచి ప్రత్యేక పూజలు అనంతరం రథోత్సవాని భక్తులు ముందుగా లాగారు. ఆనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మక్తల్ మార్కెట్ చైర్మన్ రాధ, మాజీ ఎంపీటీసీలు , సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల నుండి డబ్బు రికవరీ చేసి బాధితుల ఖాతాల్లో జమ

### - బాధితులకు అండగా గద్వాల పోలీసులు : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాల సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో నమోదైన రెండు వేర్వేరు సైబర్ నేరాల కేసుల్లో బాధితులు కోల్పోయిన మొత్తంలో మొత్తం రూ.1,75,244 ను విజయవంతంగా రికవరీ చేసి వారి ఖాతాల్లో జమ చేయించామని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. కోర్టు ఆదేశాలు, పోలీస్--బ్యాంకింగ్ వ్యవస్థల సమన్వయంతో ఈ మొత్తాన్ని తిరిగి సాధించడం బాధితులకు పెద్ద ఊరటనిచ్చిందని ఆయన పేర్కొన్నారు. రాజోలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి సోషల్ మీడియాలో వచ్చిన లోన్ ప్రకటనను నమ్మి ఫీజుల పేరుతో రూ.88,244 చెల్లించి మోసపోయాడు. మరో ఘటనలో గద్వాల్ టౌన్ పరిధిలో టెలిగ్రామ్ గ్రూప్ ద్వారా పెట్టుబడులు పెట్టమని ప్రలోభపెట్టి మోసం చేశారు. బాధితులు 1930 హెల్ప్‌లైన్ కు ఫిర్యాదు చేయడంతో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కోర్టు మరియు బ్యాంకుల సహకారంతో మొత్తం రూ.1,75,244 ను రికవర్ చేసి బాధితుల ఖాతాల్లో జమ చేయించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, మెసేజులు లేదా పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దని ఎస్పీ సూచించారు. మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు సమాచారం అందిస్తే త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ రికవరీ ప్రక్రియలో కీలకంగా పనిచేసిన డిస్ట్రిక్ట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌చార్జ్ ఎస్సై తేజస్విని, సిబ్బంది రమేష్ ఆచారి, రియాజ్, సైబర్ వారియర్లు ప్రహ్లాద్ రెడ్డి, రాజు లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా బాధితులు జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా శక్తికి గద్వాల పోలీస్ శాఖ వందనం

### - జిల్లాలో ఉమెన్ ఫోర్స్ సమర్ధవంతంగా పనిచేస్తోంది

### - అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందితో ప్రత్యేక సమావేశం -- జిల్లా ఎస్పీ.



**గద్వాల సూర్య న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 ను పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్లో శుక్రవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు మహిళా పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉమెన్ ఫోర్స్‌కు చెందిన దివ్యవాణి, సఖి సెంటర్ నుంచి అడ్మినిస్ట్రేటర్ అరుణ, భరోసా నుంచి డీఈఓ శ్వేత, డిపి గోవింద్ నుంచి రేష్మ భాను, రెహానా బేగం, తదితర మహిళా సిబ్బంది మహిళా సాధికారతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఉత్తేజకరమైన ప్రసంగాలు చేశారు. తరువాత ఎస్ఐ తేజస్విని, గద్వాల డి.ఎస్పీ. మొగిలయ్య , సతీష్ కుమార్, ఎస్పీ కె.శంకర్ తదితర అధికారులు కూడా మహిళల పాత్రపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ శాఖలో మహిళల కోసం మరిన్ని సంస్కరణలు అవసరమని తెలిపారు. జిల్లాలో మహిళా పోలీస్ సిబ్బంది ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని, గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో ఒక నిండు గర్భిణీ మహిళా సిబ్బంది ఎక్కడ కూర్చోకుండా ధైర్యంగా విధులు నిర్వహించిన సంఘటన మహిళల కర్తవ్యనిష్ఠకు నిదర్శనమని గుర్తు చేశారు. అలాగే దేశవ్యాప్తంగా మహిళా శక్తిని ప్రతిబింబించే అనేక ఘటనలను ప్రస్తావిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో సమర్ధవంతంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి మహిళా ఉద్యోగి తన విధుల్లో ప్రతిభ కనబరుస్తూ ఇతరులకు ప్రేరణగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. శంకర్, ఓఎస్డీ సతీష్ కుమార్, గద్వాల్ డీఎస్పీ వై. మొగిలయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, పోలీస్ కార్యాలయ సూపరింటెంట్ నాగమణి, ఐటి కోర్ ఎస్సై తేజస్విని, మనోపాడు ఎస్సై స్వాతి, భరోసా ఎస్సై తారక, షీ టీమ్, భరోసా, సఖి సిబ్బంది, జిల్లా మహిళా కానిస్టేబుళ్లు, ఆర్మ్డ్ రిజర్వ్ మహిళా సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మొదటి రోజు శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లాలో లాంఛనంగా ప్రారంభమైంది గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లో పరిశుభ్రత కార్యక్రమం,కార్యాలయాల్లో ఫైల్ క్లియరెన్స్ చేపట్టడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వ వివిధ కార్యక్రమాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లాలో అమలు చేయబడుతుంది. 2026 మార్చి 3న జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి శుక్రవారం (మార్చి 6న) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సన్నాహక సమావేశం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 423 గ్రామ పంచాయతీలు, 16 మండల ప్రజా పరిషత్తులు మరియు డిపిఓ, డిఎల్పిఓ కార్యాలయాలు,మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ,జడ్చర్ల,భూత్పూర్,దేవరకద్ర మున్సిపాలిటీల్లో నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణాల శుభ్రత కార్యక్రమం జిల్లాలో 423 గ్రామ పంచాయతీలలో, అలాగే డిపిఓ, డిఎల్పిఓ కార్యాలయాలు గ్రామ పంచాయతీ,మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ,మున్సిపాలిటీల్లో కార్యాలయ ప్రాంగణాలలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలలో మున్సిపాలిటీల్లో కార్పొరేటర్ లు,వార్డ్ సభ్యులు,గ్రామాల్లో సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డ్ సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు ఎంపీడబ్ల్యూ సిబ్బంది. ఎంపీడీవోలులు, ఎంపీ ఓలు మరియు ఇతర మండల స్థాయి అధికారులు స్వయం సహాయక సంఘాల మహిళలు యువత పాల్గొన్నారు పాడైన / ఉపయోగించని సామగ్రి తొలగింపు మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ,మున్సిపాలిటీల్లో అన్ని 423 గ్రామ పంచాయతీలు, అలాగే డిపిఓ డిఎల్పిఓ కార్యాలయాలు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణాలలో ఉన్న పాడైన , ఉపయోగించని సామగ్రిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.

## ట్రాక్టర్ ఆటోను ఢీకొన్న సంఘటన లో ఇద్దరు మృతి పలువురికి గాయాలు

**గోపాలపేట సూర్య :** వనపర్తి జిల్లా ఏదుల గ్రామ శివారులోని రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా పలువురికి గాయాలైన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకున్నది ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన కొమారి వెంకటయ్య(50) సుమిత్ర (45) తో పాటు మరో ఎనిమిది మంది కలిసి ఆటోలోకోడేరు మండలం లో అమ్మవారిని దర్శించుకుని తిరిగి వస్తుండగా ఏదుల గ్రామ సమీపం లోని క్రాసింగ్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ అతివేయంగా అతి జాగ్రత్తగా నడుపుతూ వచ్చి ఆటోను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదంలో వెంకటయ్య సుమిత్ర మరణించగా ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన దాసమ్మ కళమ్మ నాగరాజు సుజాత శివ రజిత వరుణ్ తేజ కురుమూర్తి లకు గాయాలు కాగా వారిని వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.







## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహణ."



**గద్వాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం చాగదోణ గ్రామంలో శుక్రవారం గ్రామ పంచాయతీ భవనంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి సమస్యలను సర్పంచ్ జె. వీరేష్ స్వామి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వార్డు సభ్యులు తమ తమ వార్డుల్లో ఉన్న డ్రైనేజీ, నీటి సమస్యలను కూడా తెలియజేశారు. సర్పంచ్ జె. వీరేష్ స్వామి మాట్లాడుతూ గ్రామ సభకు హాజరైన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి అందరూ సహకరించాలని సూచించారు. గ్రామంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా అందరూ కలిసి పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యు. ఆంజనేయులు, సర్పంచ్ జె. వీరేష్ స్వామి, ఉపసర్పంచ్ రంగన్న, మాజీ సర్పంచ్ శంకరన్న, వార్డు సభ్యులు ఈ. తిరుమల గౌడ్, ఎస్. సల్మాన్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ మరియు యూపీఎస్ పాఠశాలల ప్రధానఉపాధ్యాయులు రామ్మూర్తి, అయ్యాస్వామి సార్, గ్రామ పెద్దలు, యువకులు నరసింహ రాజు, పన్ని భీమన్న, కుండలు తిమ్మప్ప, మద్దిలేటి, మోహన్ ఉద్దీన్, శేఖర్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచుదాం...కాలుష్యాన్ని తరిమికొడదాం..!

**మొక్కలు ఎండిపోకుండా ట్యాంకర్‌తో నీళ్లు పడుతున్నా ఉపాధి హామీ వాచర్లు**



**చిన్నంబావి, సూర్య న్యూస్ :** వేసవిని దృష్టిలో ఉంచుకొని రోడ్లకు ఇరువైపులా నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు ఎండిపోకుండా ఉపాధి హామీ వాచర్లు ట్యాంకర్‌తో ప్రతిరోజూ గ్రామాలలో చెట్లకు నీరు పోస్తున్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో మొక్కలు వాడిపోకుండా సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. తెలంగాణలో వేసవి ఈసారి ముందుగానే తన ప్రతాపాన్ని చూపుతోంది. సాధారణంగా ఏప్రిల్‌లో పెరిగే ఎండల తీవ్రత ఈసారి మార్చి ప్రారంభంలోనే అధికమైంది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలో కూడా ఎండల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వం నాటిన మొక్కలు ఎండిపోకుండా ట్యాంకర్ ద్వారా నీరు పోస్తున్నారు. చెట్లు వాడిపోకుండా కాపాడేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు సిబ్బంది తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మరో రెండు మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల మార్క్‌ను తాకే అవకాశముంది. ఉదయం 11 గంటలకే ఎండ తీవ్రంగా ఉండటంతో మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత వారం రోజులుగా సాధారణం కంటే ఐదు నుంచి ఆరు డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలుస్తోంది.

## తిరుమలగిరి తండాలో ఎక్సైజ్ దాడులు

### రెండు బైకులు 600 కిలోల నల్ల బెల్లం స్వాధీనం



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని తిరుమలగిరి తండాలో శుక్రవారం ఎక్సైజ్ శాఖ సిబ్బంది దాడులు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కల్వకుర్తి సర్కిల్ పరిధిలో విస్తృతంగా అక్రమ నాటు సారాయి తయారీ సరఫరా నల్ల బెల్లం నిల్వల పై దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని తిరుమలగిరి తండాలో అక్రమ నాటు సారాయి తయారీ సరఫరా నల్ల బెల్లం నిల్వ లపై ఎన్ఫోర్స్ మెంట్ సీఐ వెంకటేశ్వర్ రెడ్డి జబ్బార్ ఎస్ ఐ నాగరాజు కల్వకుర్తి ఎస్ఐ వివేక్ సిబ్బందితో కలిసి దాడులను నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ నిర్వహించిన దాడులలో రెండు బైకులు 600 కిలోల నల్ల బెల్లం నాలుగు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. నల్ల బెల్లం అక్రమ సరఫరాకు పాల్పడిన మూడవత్ హనుమంతు అనే వ్యక్తిని అరెస్టు చేసి కల్వకుర్తి సబ్ జైలుకు రిమాండ్ కు పంపడం జరిగింది. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సర్కిల్లోని అన్ని మండలాలలో విస్తృతంగా దాడులు నిర్వహించి అక్రమ నాటుసారా తయారీ నల్ల బెల్లం సరఫరా గంజాయి డ్రగ్స్ ఎన్‌ఓపి మద్యంపై నిగా ఉంచి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ఉపాధ్యాయుడిగా మారి పదో తరగతి విద్యార్థులకు గణితం పైథాగరస్ సిద్ధాంతం పై మెలకువలు బోధించిన కలెక్టర్**

**- పదో తరగతి బోర్డు పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ గురుకులాల్లో సీటు కొరకు పోటీ అధికంగా ఉందని, అటువంటి అవకాశం సాధించిన విద్యార్థులు బాగా చదువుకొని పదో తరగతి బోర్డు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వండే ఆహారాన్ని తప్పనిసరిగా గ్యాస్ స్టౌవ్ పై మాత్రమే వండాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఆహారం విద్యార్థులకు వడ్డించే ముందు సూపర్వైజర్ తప్పనిసరిగా రుచి చూసి తర్వాతనే అందించాలని ఆదేశించారు. అనంతరం ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి, మెస్ కమిటీ పనిచేస్తుందా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, పాఠశాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలను దిగుమతి చేసినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య నివేదికలను పరిశీలించి, ఆరోగ్యం పై సూచనలు చేశారు. తర్వాత పదో తరగతి విద్యార్థుల గదిని సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. రాబోయే బోర్డు పరీక్షల నేపథ్యంలో అందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల కోసం చాలా పోటీ మరియు డిమాండ్ ఉంటుందని, మీకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా పైథాగరస్ సిద్ధాంతాన్ని సులభమైన పద్ధతుల్లో ఎలా అర్థం చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారికి నోట్‌బుక్స్‌ను అందజేసి ప్రోత్సహించారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పరిమళ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలి

**- జిల్లా ఎస్పీ డా. వినీత్**

**- మహిళ సాధికారతకు విద్యే మూలం**

**- మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ**





**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని శిల గార్డెన్‌లో (ఆపరేషన్ మెస్సి ఇండియా ఫౌండేషన్) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీహాజరై మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోగిని వ్యవస్థ నుండి బయటపడిన మహిళలు, వారి పిల్లలు, బీద మరియు మధ్యతరగతి మహిళలు, ఒంటరి మహిళలు, తల్లిదండ్రులు లేని విద్యార్థులు వారికి స్వయం ఉపాధి పొందడం కోసం సహాయంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10 సెంటర్లలో కుట్టు మిషన్ మరియు బ్యూటీ పార్లర్ ట్రైనింగ్ పొందిన సుమారు 300 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయగా, 30 మంది ఒకేషనల్ కోర్స్ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న మహిళల్లో కొందరు గతంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులు, వార్డ్ మెంబర్లుగా ఎన్నికై విజయం సాధించిన వారికి ఎస్పీ గారు ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని తెలిపారు. ప్రపంచంలో పురుషులు ఎంతమంది ఉన్నారో దాదాపు అంతే సంఖ్యలో మహిళలు ఉన్నారని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఎదగాలని సూచించారు. మహిళలు ఉన్నతంగా ఎదగాలంటే చదువు అత్యంత ముఖ్యమని, ప్రతి మహిళ చదువుకుంటే వారి కుటుంబం మాత్రమే కాకుండా తరతరాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రతి ఇంట్లో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమని, గ్రామాల్లోని కుటుంబాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మి పతి గౌడ్, అడిషనల్ పిపి సురేష్, ఓ ఎమ్ ఐ ఎఫ్ స్టేట్ డైరెక్టర్ డా. బెరిల్ డిసౌజా, ప్రాజెక్టు మేనేజర్ ఏంజెలా దేవిస్, జిల్లా కోఆర్డినేటర్ ఆజమ్మ, జోష్, సి డబ్ల్యు సి చైర్మన్ అశోక్ శ్యామల, యాదయ్య, కమల, సఖి సెంటర్ సభ్యులు క్రాంతి, కవిత, కౌన్సిలర్ మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పనివేళలు మార్చండి

**- మండుటెండలో మున్సిపల్ సిబ్బంది అవస్థలు పట్టించుకోని అధికారులు**

**- ఐజ మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లకు ఎమ్మార్పీఎస్ డిమాండ్**



**ఐజ సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – పట్టణ ప్రగతి ప్రణాళిక పారిశుధ్య కార్మికులకు శాపంగా మారిందని ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు వి. రాజు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో నేడు అధికారులు, పాలకులు పనులను ప్రారంభించి వెళ్ళిపోయారని, కానీ కార్మికులు మాత్రం మధ్యాహ్నం 1 గంట వరకు నిప్పులు చెరిగే ఎండలో పని చేయాల్సి వస్తోందని ఆయన విమర్శించారు. కనీసం తాగడానికి మంచినీరు కూడా సరఫరా చేయకపోవడంతో, నిత్యం పట్టణాన్ని శుభ్రం చేసే కార్మికులు దాహం తీర్చుకోవడానికి స్థానిక హోటళ్లు, షాపుల వద్దకు వెళ్లి ఇతరులను యాచించాల్సిన దుస్థితి ఏర్పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కార్మికుల పనివేళలను వెంటనే సవరించాలని, వారికి మాస్కులు, చల్లని త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు మజ్జిగ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణ సైనికులుగా పిలవబడే కార్మికుల ఆరోగ్యం పట్ల మున్సిపల్ చైర్మన్, కమిషనర్ మానవత్వంతో స్పందించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజల పక్షాన రాజు మాదిగ విజ్ఞప్తి చేశారు.

## మహిళలను వేధించిన ఇద్దరు ఆకతాయిలను అరెస్టు చేసిన జిల్లా షిటీమ్.

**- మహిళలను వేధిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన షీ టీం ఎస్సై రజిత**



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ బస్టాండ్ ఆవరణలో మహిళలను వేధిస్తున్నారని సమాచారంతో శుక్రవారం జిల్లా షీ టీం సభ్యులు ఎస్సై రజిత, ఏఎస్ఐ విజయలక్ష్మి మఫ్టీ లో వెళ్లి బస్టాండ్ ఆవరణలో నిఘా పెట్టి మహిళలను వేధిస్తున్న ఇద్దరు నిందితులను గుర్తించి పోలీస్ స్టేషన్ తరలించారు. మహిళల భద్రతపై జిల్లా షీ టీం నిరంతరంగా పనిచేస్తుందని నాగర్‌కర్నూల్ షీ టీం ప్రతి వేధింపు ఫిర్యాదును తీవ్రంగా తీసుకుంటుందని, మహిళల భద్రత కోసం ఇలాంటి ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని, షిటీమ్ టీమ్ 24/7 నిరంతరం అలర్ట్‌గా ఉంటుందని, మహిళలు ఎవరైనా వేధింపులు, సతాయింపులకు గురైతే భయపడకుండా వెంటనే జిల్లా షీ టీం నంబర్ 8712657676, డయల్ 100 ను సంప్రదించాలని ఎస్సై రజిత తెలిపారు.

## కెవిపిఎస్ డైరీ ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్ :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) డైరీ 2026 ను మహబూబ్ నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు శుక్రవారం ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్స్ కు సంబంధించిన వివరాలు, పున్నయ్య కమిషన్ సిఫారసులు, సమాచార హక్కు చట్టము, దళితులకు సంబంధించిన అనేక జీవోలతో డైరీ రూపొందించడం అభినందనీయమని,దళిత ఉద్యమాలలో పనిచేసే నాయకులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.డైరీఆవిష్కరణలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల మాణిక్యం రాజు, ఎం కురుమయ్య, పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్, నాయకులు మనోహర్ పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట పట్టణంలోని 3వ వార్డు శ్రీనగర్ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెంది న చంద్రకళ మరణించ డంతో శుక్రవారం వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య అంత్యక్రియల కోసం తనవంతు ఆర్థికసహాయంఅందజేశారు. చంద్రకళ మృతికి సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అసెంబ్లీ సమావేశాల్లో బ్యారేజ్ నిర్మాణానికి బడ్జెట్ కేటాయించాలి



**చిన్నంబావి సూర్యన్యూస్:** కృష్ణా నదిపై వెల్టూర్ గొందిమల్ల దగ్గర జోగులాంబ బ్యారేజ్ కం రోడ్డు బ్రిడ్జి నిర్మాణం కోసం 2020 సంవత్సరంలో టెండర్లు సైతం పూర్తి చేసుకుని మెగా ఇంజనీరింగ్ కంపెనీ ఆధ్వర్యంలో పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉండగా, కేంద్ర ప్రభుత్వం 15-07-2021 నాడు కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ (ఖ=వీదీ), గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ (+=వీదీ) ల పై గెజిట్ విడుదల చేసి తెలుగు రాష్ట్రాల్లో నూతనంగా నిర్మించే, పలు ప్రాజెక్టులను నిలిపివేయడం జరిగింది. టెండర్ దశ దాటుకొని ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే లోపే ఆంధ్ర ప్రదేశ్ కు భారీ నష్టం జరిగే ప్రాజెక్టు కావడంతో.. ఆంధ్ర ప్రదేశ్ భయపడి కేంద్రం దగ్గర లాబీయింగ్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తలొగ్గి దక్షిణ తెలంగాణలో చేపట్టిన జోగులాంబ బ్యారేజీని నిలిపివేయడం తెలంగాణకు తీవ్ర నష్టం చేకూర్చింది. నిధులు మంజూరు జరిగి పనులు ప్రారంభించే దశలో ఉన్న జోగులాంబ బ్యారేజీ కి మార్చి బడ్జెట్ సమావేశాలలో బడ్జెట్ కేటాయించి నిర్మాణానికి ప్రభుత్వం ఆలోచన చేయాలని జోగులాంబ బ్యారేజ్ సాధన సమితి యొక్క డిమాండ్.

## మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### వి రజని జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్




**రేవల్లి సూర్య న్యూస్ :** అంతర్జాతీయ మహిళల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం వి రజని జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రేవెల్లి మండలం, కేశంపేట గ్రామం, పాతతాండ గ్రామపంచాయతీకి చెందిన గిరిజన మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహిళల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ వారి జీవిత లక్ష్యాలను సాధించాలని కోరారు. ప్రతి మహిళ మహిళా హక్కులు మరియు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన జీవితాన్ని పొందాలని సూచించారు. అదేవిధంగా గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, గర్భాధారణకు ముందు మరియు ప్రసవానికి ముందు లింగ నిర్ధారణను నిరోధించే చట్టం మరియు పోష్ ఆక్ట్ గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, సబ్ ఇన్స్పెక్టర్ రజిత మరియు పారా లీగల్ వాలంటీర్ రవీందర్ పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో పర్యటించిన ఫుడ్ కమిషన్ చైర్మన్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం కల్వకుర్తి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, సివిల్ సప్లై గోదాం, గిరిజన ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం తోపాటు విద్య అందించాలని కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో పర్యటించారు, రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తనిఖీలలో కమిషన్ దృష్టికి వచ్చిన విషయాలపై తగు చర్యలు తీసుకోవాలని చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డిఓ జనార్దన్ రెడ్డి, డి సి ఎస్ ఓ నర్సింహ రావు, సివిల్ సప్లై డి ఎం రాజేందర్, తహసిల్దార్ ఇబ్రహీం, కమిషన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎంవిఎస్ కళాశాలలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ ,సైన్స్ కాలేజీలో "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" లో భాగముగా శుక్రవారం మొదటి రోజు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు కాలేజీ క్యాంపస్ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థుల్లో పరిశుభ్రత, పర్యావరణ అవగాహన మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమం కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. పద్మావతిమార్గదర్శకత్వంలో నిర్వహించారు. డా పద్మావతి మాట్లాడుతూ,విద్యార్థులను ప్రోత్సహిస్తూ, క్యాంపస్‌ను శుభ్రంగా మరియు ఆరోగ్యకరంగా ఉంచేందుకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు చేసిన కృషిని ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు సేవాభావాన్ని అభివృద్ధి చేస్తాయని ఆమె పేర్కొన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, వాలంటీర్లకు మార్గనిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ కేడెట్లు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది సభ్యులు, అలాగే ఎన్సీసీ ఆఫీసర్ నిరంజన్ గౌడ్ పాల్గొని తమ మద్దతు అందించారు. కార్యక్రమం సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్సీసీ కాడెట్స్ కాలేజీ ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలను శుభ్రపరిచారు. చెత్తను సేకరించడం, పరిసరాలను ఊడవేయడం మరియు పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలనే అవగాహనను వ్యాప్తి చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. వాలంటీర్లు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా మరియు జట్టుగా కలిసి పనిచేశారు. చివరిగా, శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి దారి తీస్తాయి అనే సందేశంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. సమాజ అభివృద్ధి కోసం విద్యార్థులు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రస్థాయి అస్మిత ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీల్లో నర్వ విద్యార్థినుల ప్రతిభ



**నర్వ సూర్య న్యూస్:** ఈనెల 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్‌లో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 60 మంది బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. వారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్వకు చెందిన 15 మంది సైకిల్ రైడర్స్ మంచి ప్రతిభ కనబరిచారు. 16 సంవత్సరాల లోపు 10 కిలోమీటర్ల సైకిల్ పోటీలలో కే. మహేశ్వరి 4వ స్థానం, జి. మౌనిక 5వ స్థానం, కే. అర్చన 6వ స్థానం, డి. భవాని 7వ స్థానం, టీ. సౌజన్య 9వ స్థానం, శ్రీ దుర్గా 10వ స్థానం, ఆర్. అశ్విని 11వ స్థానం సాధించారు. అదేవిధంగా ఐదు కిలోమీటర్ల సైకిల్ పోటీలలో అఖిల, లావణ్య, పి. మీనాక్షి, సి. చందు, సి. సౌమ్య, ఎం. అవంతి, కె. వెన్నెల, ఎం. అక్షయలు ప్రతిభ కనబరిచి మెడల్స్ మరియు ప్రశంసాపత్రాలు అందుకున్నారు అని పాఠశాల హెడ్మాస్టర్ సునీత, ఫిజికల్ డైరెక్టర్ స్వరూప ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను మరియు వారికి శిక్షణ ఇచ్చిన పీడీ స్వరూపను ఈనెల 6న పాఠశాలలో గ్రామ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, ఉప సర్పంచ్ అజయ్, వార్డు సభ్యుడు నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంత్ రెడ్డి, బి. గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. క్రీడల ద్వారా సమాజంలో గౌరవం, సంపూర్ణ ఆరోగ్యం లభించడంతో పాటు స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయని చెప్పారు. గ్రామంలోని క్రీడాకారులకు తాను పూర్తి సహకారం అందిస్తానని సర్పంచ్ హనుమంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న, ఉపాధ్యాయ బృందం, మధుసూదన్, మల్లేష్, మన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మందులపై జిఎస్టిని ఎత్తివేయాలి : టీఎంఎస్ఆర్‌యు డిమాండ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** శుక్రవారం రోజు తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సింధు హోటల్లో పత్రికా విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీఎంఎస్ ర్ యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, సిహెచ్ భాను కిరణ్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ల వల్ల ఉద్యోగ భద్రతకు తీవ్ర విఘాతం కలుగుతుందని , సంగం పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును హరిస్తుందని, సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976 ను నిర్వీర్యం చేయడం వల్ల మెడికల్ రిప్స్ అనేక హక్కులు కోల్పోతున్నారని, మందులపై జిఎస్టి పూర్తిగా ఎత్తివేయాలని, మందులు ధరలను సామాన్యులకు అందుబాటులో ఉంచాలని, నకిలీ నాసిరకమైన మందులను అరికట్టాలని ,ఆన్లైన్ లో మందుల అమ్మకాల నిలిపివేయాలని, ప్రభుత్వ రంగంలోని మందుల కంపెనీ లను పునరుద్ధరించి మందుల ఉత్పత్తిని ప్రారంభించాలని, సేల్స్ లక్ష్యాల పేరిట ఉద్యోగులపై వేధింపులు, భయపెట్టే చర్యలను యాజమాన్యాలు నిలిపివేయాలని, గాడ్జెట్లు యాప్ల ద్వారా నిఘా ట్రాకింగ్ చేసే ఉద్యోగుల గోప్యతకు భంగం కలిగించే చర్యలను ఆపాలని, సమాజ ఆరోగ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న మెడికల్ అండ్ సేల్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం యాజమాన్యాలు వెంటనే పరిణలోకి తీసుకొని చర్చల ద్వారా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు . మార్చి 7 ,8 తేదీల్లో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ రాష్ట్ర ఆరో మహాసభలు తెలంగాణ చౌరస్తాలోని శివం ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నాయని మహాసభలకు జిల్లాలోని ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయవాదులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని, మందుల దరలపై నియంత్రణ విధించాలని, నాసిరకమైన మందులను అరికట్టి ప్రజలకు అవసరమైన అన్ని రకాల ప్రాణాంతక రోగాల మందులను జీఎస్టీ జీరో పెర్సెంట్జ్ కి తగ్గించాలని , బహుళ జాతి కంపెనీల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ రాజ్ భట్ ,ఉప ప్రధాన కార్యదర్శి ఏ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు గుండా శ్రీనివాస్ , వి శ్రీనివాస్ ,రాష్ట్ర కోశాధికారి దుర్గాప్రసాదరావు, స్పెషల్ ఇన్విటీ పీ వియస్ ఏ.ప్రసాద్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్ ,శోభన్ యాదవ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుల కిల్లే గోపాల్ ,కమరలి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నగరాన్ని ఐదేండ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతా

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** మహబూబ్ నగర్ నగరాన్ని వచ్చే ఐదేళ్లలో అద్భుతంగా తీర్చిదిద్దుతానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ నగరంలోని 31వ డివిజన్ గణేష్ నగర్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం వివరాలను అధికారులకు, ప్రజలకు వివరించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. మహబూబ్ నగరంలోని నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్‌లలో నగరఅభివృద్ధిపనులకు త్వరలోనే శంకుస్థాపనలు ప్రారంభమవుతాయని తెలిపారు. నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రూ.220 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. అలాగే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం రూ.603 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో ప్రతి డివిజన్ అభివృద్ధి పనుల కోసం రూ.50 లక్షలు అందించనున్నట్లు వెల్లడించారు. అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందజేశారు. గణేష్ నగర్‌లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పట్టణ మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి ,, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో కౌన్సిలర్ల గైర్హాజరు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక మొదటి రోజు అచ్చంపేట పట్టణంలో ప్రతిజ్ఞ కార్యక్రమానికి చాలామంది కౌన్సిలర్ హాజరు కాలేదు. అచ్చంపేట పట్టణంలో మొత్తం కో ఆప్షన్ సభ్యులతో పాటు 24 మంది సభ్యులు ఉండగా ముగ్గురు మాత్రమే కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు దీంతో పట్టణంలో చర్చ మొదలైంది. ప్రభుత్వ పాలన పట్ల ఆసక్తి చెప్పకపోవడం ప్రభుత్వ పాలనకు వ్యతిరేకమైనదని పలువురు చర్చించుకుంటున్నారు.

# పార్టీ లైన్ తప్పిన పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చీర్ల చందర్ పై సస్పెన్షన్ వేటు

## - వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి వెల్లడి



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** ఇటీవల కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తో గెలిచి... పార్టీ లైన్ తప్పిన మాజీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు శివసేన రెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి మాట్లాడారు. ముగిసిన మున్సిపల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరార్ చేసి బలపరిచిన వారిని గెలిపించుకోవాలన్న ఉద్దేశంతో ఎవరిని రిబ్బన్స్ గా పోటీ చేయొద్దని, బీఫాం ఇచ్చిన వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పామని అన్నారు. కానీ కొందరు రెబ్బన్స్ గా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించే ప్రయత్నం చేసినవారిని గతంలోనే సస్పెండ్ చేసినట్లు గుర్తు చేశారు. ఇటీవల కాలంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కలేదని పట్టణ మాజీ అధ్యక్షుడు చీర్ల చందర్ , సతీమణి చీర్ల రజిని కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి, కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున అధిష్టానానికి నివేదిక పంపి, పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పార్టీ నుండి చీర్ల విజయచందర్ ను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. ఇప్పటినుంచి కాంగ్రెస్ పార్టీకి, చీర్ల చందర్ కి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

# ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతివీధిలో శ్రమదానం చెయ్యాలి

## - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీలోని ప్రతి వీధి పరిశుభ్రం అయ్యే విధంగా రోజుకో వీధిలో శ్రమదానం ద్వారా పరిశుభ్రత కార్యక్రమం చేపట్టాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో మొదటి థీమ్ అయిన పరిశుభ్రత, ఫైళ్ళ క్లియరెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జిల్లా అధికారులు పారలు, తట్టలు పట్టుకొని చెత్తను తొలగించి శుభ్రం చేసారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మార్చి, 6 నుండి 15 వరకు నిర్వహించే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని వీధులు, వార్డులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు పరిశుభ్రం చేసే కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరు తమ ఇల్లు, తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా కృషి చేయాలని తద్వారా రాబోయే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఈ పది రోజుల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తమ పరిసరాలను, కార్యాలయాల లోపల పరిశుభ్రంగా చేసుకోవాలని, అంతేకాకుండా కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న ఫైళ్లు యుద్ధప్రాతిపదికన పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత లబ్ధిదారులకు తెలియపరచే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలియజేశారు. కార్యాలయాల్లో చేపట్టిన కార్యక్రమాలు ఏ రోజుకు ఆరోజు నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు.జడ్పీ సి.ఈ.ఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి మహిళా తన హక్కులను తెలుసుకోవాలి

## - చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే లక్ష్మి పతి గౌడ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యములో షీలా గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. సురేష్ హాజరయ్యారు. మహిళా దినోత్సవం ఉద్దేశించి వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటారు. ఈ ఉమెన్స్ డేను జరుపుకోవడానికి చాలా చరిత్ర ఉంది. 1908లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల కోసం వేలాది మంది మహిళా కార్మికులు రోడ్ల మీదకు వచ్చి చేసిన పోరాటానికి గుర్తుగా మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ప్రకటించారు. ముఖ్యంగా ఫ్యాక్టరీల్లో తమ పని గంటలను తగ్గించాలనే డిమాండ్లో 15 వేల మంది మహిళలు ఉద్యమించారు. ర్యాలీలు, ధర్నాలు చేశారు. ఆ ఉద్యమం ఫలించి మహిళలకు కొన్ని హక్కులు ఏర్పడ్డాయి. మొట్టమొదటిగా 1909లో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా ఉమెన్స్ డేని జరుపుకోవాలని ప్రకటించడం జరిగింది. ఆ ఉద్యమ స్ఫూర్తితో ఇప్పటి వరకు అంతర్జాతీయంగా ప్రతి ఏడాది మార్చి 8న ఉమెన్స్ డే వేడుకలు జరుగుతున్నాయి. హాజరైనవక్తలు మాట్లాడుతూ ఎంతోమంది చేసిన పోరాటాల ఫలితంగా అన్ని దేశాల్లో మహిళలకు కొన్ని హక్కులు దొరికాయని, మహిళలకు విద్యహక్కులను, ఓటుహక్కులు, ఉద్యోగ అవకాశాలు లభించాయని, తెలిపారు. పిల్లలకు చిన్నప్పుడు పెళ్లిళ్లు చేసేయడం, సతీసహగమనం అంటే భర్తతోపాటు భార్యను చితిపై ఉంచి దహనం వంటి అనాగకరిక, మూఢనమ్మకాల నుంచి విముక్తి లభించబడింది . లైంగిక వేధింపులు, అత్యాచారాలు, లైంగిక దోపిడీ. వరకట్నం వంటి సమస్యలను మహిళలను వెంటాడుతూనే ఉన్నాయని వాటి నిర్మూలనకు తమ వంతు కృషి చేయాలనీ ఉద్బోధించారు. తల్లి తండ్రులకు తమ పిల్లలపై లింగ వివక్ష చూపించకుండా కొడుకైన కూతురైన ఒక్కటేనని , వారికీ సమాన సౌకర్యాలు కల్పించి వారు అన్ని రంగాలలో వృద్ధి పొందేలా ప్రతి తల్లి తండ్రి కృషి చేయాలనీ తెలిపారు. మహిళా సాధికారిత అభివృద్ధి అనేవి చెప్పుకున్నంత స్థాయిలో జరగడం లేదని, సొంత వాళ్ల చేతుల్లోనే మహిళలకు వేధింపులకు గురవుతున్నారని చాలా సర్వేలు వెల్లడించాయని, అంతర్జాతీయంగా మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారత, సామాజిక మార్పుపై అవగాహనతోపాటు వీటి సాధనకోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకోవాలని. ఇంటా, బైటా మహిళలు ఎదుర్కొనే సమస్యలు, మహిళల పునరుత్పత్తి హక్కులు, మహిళలపై లైంగిక దోపిడీ లాంటి అనేక ఇతర లింగ ఆధారిత చట్టం, మానసిక అనారోగ్యం, కుటుంబ కారకాలు, యాసిడ్ దాడులు, కుటుంబ పరువు పేరుతో హత్యలు, బాల్య వివాహాలు, వరకట్నవేదింపులు, పురుషుల మధ్యవర్తిత్వ కార్యక్రమాలు, సమస్యలపై ఎలా న్యాయం పొందడం, న్యాయం, గౌరవం, నమ్మకం, సమానత్వం, స్త్రీలు, బాలికలతో నీతిబాహ్య వ్యాపార నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, గర్భవిచ్ఛిత్తి చట్టం, కుటుంబ కోర్టు చట్టం, మహిళల అమర్యాదక వర్ణన నిరోధ చట్టం వంటి వాటి గురించి అవగాహనా కల్పించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వినీత్, అశోక్ శ్యామల ఛైర్పర్సన్, బి. కమల, బి. యాదయ్య సి డ బ్ల్యూ మెంబెర్స్ ,క్రాంతి రేఖ సఖి సెంటర్ కోఆర్డినేటర్, ఓ ఐ ఏం ఎఫ్ డైరెక్టర్, హాజమ్మ పర లీగల్ వాలంటీర్స్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

# అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

## - నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గంలో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈసందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలంలో గల మద్దిమడుగులో శ్రీ సంతు సేవాలాల్ విగ్రహం ఏర్పాటు మరియు మొదలైన కార్యక్రమాలు ప్రజల ఆశయాలకు అనుగుణంగా అచ్చంపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యమని పేర్కొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757